ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. B-640

★★★

Telephones: 74212, 74343

శస్త్ర చికిత్సద్వారా సెక్స్ మార్పు

బాంకాక్, జులై 3—ఇక్కడ 23 సంవత్సరాల యువకుడు ఒకడు వుండేవాడు. అతనికి ఎండుచేపనో లేన రూపుమీద అంతులేని కోపం వచ్చింది. మనిషిగా మారకపోతే ఆత్మహత్య చేసుకొనే దుస్సాహసానికి కూడా పాల్పడేవాడికి ప్రయత్నించాడు. అతనిపట్ల కరుణతో డాక్టర్లు శస్త్ర చికిత్సచేసి, స్త్రీగా చేయడంలో కృతకృత్యులైనారు. డాక్టరీ పి. జక్వహాన్ తాం విషయాన్ని తెల్పుతూ లెక్ హోక్కమ్ అనేవ్యక్తి శస్త్రచికిత్స చేయడానికి క్రిందటి జనవరినుంచి ప్రయత్నాలు జరుగుతున్నట్లు చెప్పాడు. ఆపరేషన్ విజయవంతమైనట్లు, లెక్‌కు అనుకూలంలో అనుమతి నుంచి విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపాడు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122640

డబ్బుకోసమేనా మా చింత? మార్గదర్శి ఉన్నది మా చింత!

మార్గదర్శి

చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

హైదరాబాదు * సికింద్రాబాదు * విజయవాడ * విశాఖపట్నం * గుంటూరు

పంపుటి 13 :: సంచిక 4 | విజయవాడ, జులై 4, 1972 మంగళవారం | 6 పేజీలు :: 18 పైసలు (Inclusive of Excise Duty)

సుస్థిర శాంతికై ఇండియా, పాక్‌ల దీక్ష

శాంతియుత సంప్రతింపుల ద్వారా అన్ని వివాదాల పరిష్కారానికి

సిమ్లా ఒప్పందంలో ఉభయదేశాల అగ్రనాయకుల అంగీకారం

అంతర్జాతీయ సరిహద్దుకు సేనల ఉపసంహరణకు నిర్ణయం

కాశ్మీర్‌లో డిసెంబర్ యుద్ధంనాటి అధీన రేఖకి కట్టుబడి వుండాలని ఇందిర, భుట్టోల ఏకాభిప్రాయం

సిమ్లా, జులై 3—

ఇండియా—పాకిస్తాన్‌ల మధ్య సమస్యలను శాంతియుతంగా, ద్వైపాక్షిక చర్చలద్వారా పరిష్కరించుకొనడంద్వారా సుస్థిర శాంతి సాధనకు ఉభయ దేశాలు దీక్ష వహించాయి. ప్రధాని ఇందిరా గాంధీ, ప్రెసిడెంట్ భుట్టోల మధ్య కుదిరిన సిమ్లా ఒప్పందంలో ఇది వ్యక్తమైంది.

ఈ పంథా మేరకు ఒక్క జమ్మూ-కాశ్మీర్ మినహా మిగతా చోట్ల అంతర్జాతీయ సరిహద్దుకు అవల తమ తమ భూభాగాలకు భారత, పాకిస్తాని సేనలు ఉపసంహరించబడనున్నాయి.

"1971 డిసెంబరు 17 నాటి కాల్పుల విరమణ సందర్భంగా ఏర్పడిన అధీరేఖ లేదా వాస్తవాధీన రేఖను ఉభయపక్షాలు ప్రయత్నించకూడదు. ఏ కూడా ఉభయ దేశాలు గౌరవించాలని ఒప్పందంలో వుంది

"పరస్పరం విభేదాలున్నప్పటికీ చట్టబద్ధమైన శాంతియుత పద్ధతులు" అలా మార్చడానికి ప్రయత్నించకూడదని ఒప్పుకున్నాయి.

ఒప్పందం అమలులోకి వచ్చినప్పుడు ప్రారంభమై, 30 రోజులలోగా సేనల ఉపసంహరణ పూర్తికాగలదని ఒప్పందంలో వుంది.

ఇండియా, పాకిస్తాన్ మధ్య మౌలిక సమస్యగా ప్రెసిడెంట్ భుట్టో పేర్కొన్న జమ్మూ-కాశ్మీర్‌లో కడచిన ఎడాది డిసెంబర్ 17 నాటికి అధీకరణ రేఖను ఉభయులూ గౌరవించాలని అంగీకరించడం జరిగింది.

ఇండియా ఖాళీచేయనున్న ప్రాంతం

దీని ప్రకారం ఇండియా యుద్ధకాలంలో పంజాబ్, కచ్, సింధ్‌లలో ఆక్రమించుకున్న 5,139 చదరపు మైళ్ళ పాకిస్తానీ భూభాగం నుంచి సేనలను ఉపసంహరించుకోవలసి వుంటుంది.

అదే సమయంలో యుద్ధ కాలంలో పంజాబ్, రాజస్థాన్‌లోని గంగానగర్‌లో కాస్త ఆక్రమించుకొన్న ఇండియా భూభాగం నుంచి పాకిస్తాన్ 69 చదరపు మైళ్ళ ప్రాంతం ఖాళీ చేయవలసి వుంటుంది.

యుద్ధ ఖైదీల సమస్యపై చర్చలు

భుట్టో బాంగ్లాదేశ్‌ను కోరుతున్న యుద్ధ ఖైదీల సమస్యపై ఒప్పందంలో ఎటువంటి ప్రస్తావనా లేదు, అయితే ఈ సమస్యను అధికారులు చర్చించనున్నారని ఒప్పందం పేర్కొన్నది.

ఇండో-పాకిస్తాన్ ఒప్పందం వివరాలు

సిమ్లా, జులై 3—ఉభయదేశాలు సంపూర్ణ సమానతకు, పరస్పరానికి వ్యక్తపరచాలని ఇండియా, పాకిస్తాన్‌లు అంగీకరించాయి.

పరస్పరం మైత్రీ పూర్వకమైన, పక్పం బంధాలు పెంపొందించుకుని, ఉపఖండంలో సుస్థిర శాంతిసాధనకు కృషిచేయాలనిఉభయ దేశాలు ఒప్పందానికి వచ్చాయి.

ద్వైపాక్షిక చర్చలు

తమ విభేదాలను ద్వైపాక్షిక సంప్రతింపులద్వారా, శాంతియుత మార్గాలద్వారా లేదా ఉభయుల్రా ఆమోదయోగ్యమైన ఇతర శాంతి మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని ఉభయ దేశాలు అంగీకరించాయి.

ఉభయదేశాల మధ్య వున్న ఏ సమస్య విషయంలో నైనాసరే ఆ సమస్య తుది పరిష్కారం తుదిరేఖగా ఏ పక్షమూ పరిస్థితిని తనంతట తాను మార్చరాదు శాంతియుత, సద్భావపూరిత సంబంధాలను కొనసాగడానికి ప్రతిబంధకమైన తప్పులకు దిగకూడదు లేదా ప్రోత్సహించడాన్ని ఉభయ దేశాలు నిరోధించగలవు

కడచిన పాతిక సంవత్సరాలుగా ఉభయ దేశాల మధ్య సంబంధాలను చెడగొట్టిన మౌలిక సమస్యలను, కారణాలను శాంతియుత మార్గాలద్వారా పరిష్కరించుకోవాలని ఇండియా, పాకిస్తాన్‌లు అంగీకరించాయి.

పరస్పరం గౌరవం

జాతీయ సమైక్యతను ప్రాదేశిక సమగ్రతను, రాజకీయ స్వాతంత్ర్యాన్ని, పరస్పరం గౌరవించుకోవాలని ఉభయదేశాలు అంగీకరించాయి.

సేనల ఉపసంహరణ

ఇండియా, పాకిస్తాన్ సేనలు అంతర్జాతీయ సరిహద్దుకు తమ తమ ప్రాంతాలవైపు ఉపసంహరించుకోవాలని ఉభయ దేశాలు అంగీకరించాయి.

ఉభయ పక్షాలు ఆమోదించిన పరిస్థితికి భిన్నంగా కాశ్మీర్, జమ్మూ - కాశ్మీర్‌లో కడచిన డిసెంబర్ 17 నాటి కాల్పుల విరమణ పరిస్థితి ఎలిగంగా అవతరించిం అధీన రేఖకి లేదా ఆచ్ కంట్రోల్‌కి ఉభయ పక్షాలు గౌరవించాలని ఉభయ దేశాలు అంగీకరించాయి.

ఈ ఒప్పందం అమలులోకి వచ్చిన పదుపక్షణంనుంచి ఉపసంహరణ ప్రారంభం కావాలని, ఈ ఉపసంహరణ కార్యక్రమం ఒప్పందం అమలులోకి వచ్చినది లగాయతు 30 రోజుల వ్యవధిలోగా పూర్తి కావాలని ఉభయ దేశాలు అంగీకరించాయి.

సమితి ప్రమేయానికు అనుగుణంగా....

ఉభయదేశాలు ఐక్యరాజ్యసమితి ప్రణాళికకు అనుగుణంగా వ్యవహరించి దేశం ప్రాదేశిక సమగ్రతకు, రాజకీయ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా బెదిరింపులకుగాని

(మిగతా 2 వ పేజీలో)

జర్నలిస్టు కలంతో శ్రీ భుట్టో సంతకం

సిమ్లా, జులై 3— గత రాత్రి ఉభయదేశాల నాయకుల మధ్య జరిగిన నాలుగు పేజీల ఒప్పందంపై పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ జుల్ఫీ, ఎ. భుట్టో ఢిల్లీ జర్నలిస్టు కలంతో సంతకం చేశాడు.

ఒప్పందంపై సంతకాలు చేసే కార్యక్రమం ఏర్పాటు చేసినప్పుడు దౌత్య మర్యాదకు అధికారి ఉన్నత కలం లేకపోవడంతో, అక్కడ వున్న జర్నలిస్టు తన కలాన్ని ఇచ్చాడు.

సంతకాల కార్యక్రమం పూర్తి అయిన తరువాత ఫొటో తీసుకోవడానికి వీలుగా శ్రీ భుట్టో, ప్రధాని శ్రీమతి గాంధి నిలబడినప్పుడు, తన కలంతో సంతకం చేసిన జర్నలిస్టు శ్రీ భుట్టోకు గుర్తు చేశాడు. "అవునా అయితే శుభసూచకం" అని భుట్టో అన్నాడు

గత శనివారంనాడు శిఖరాగ్ర చర్చల అనంతరం విరామం చేసుకొంటున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టో. చిత్రంలో విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్. పార్మార్ ప్రభృతులను కూడా చూడవచ్చు

సిమ్లా ఒప్పందం ధ్రువీకరణకు పాక్ నేషనల్ అసెంబ్లీ సమావేశం

జులై 10వతేదీన ఏర్పాటుచేస్తున్నట్టులాహోర్ తిరిగి వెళ్ళగానే ప్రెసిడెంట్ భుట్టో ప్రకటన

"సిమ్లా ఒప్పందం దీర్ఘయాత్రలో ఒక ముందడుగు"

న్యూఢిల్లీ, జులై 3—

సిమ్లా ఒప్పందాన్ని ధ్రువీకరించడానికి పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని జులై పదవ తేదీన ఏర్పాటు చేస్తున్నట్టు ప్రెసిడెంట్ భుట్టో లాహోర్ విమానాశ్రయంలో విలేకరులతో మాటాడుతూ చెప్పారు.

అంతకుముందు సిమ్లానుంచి స్వదేశానికి బయలుదేరి వెడుతూ చండీఘర్ విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగినప్పుడు విలేకరులతో మాటాడుతూ, ఇండియా—పాకిస్తాన్ ఒప్పందం "దీర్ఘకాల ప్రయాణంలో ముఖ్యమైన ముందడుగు" అని వర్ణించాడు.

ఒప్పందంపై నేనసల్ అసెంబ్లీ బహిరంగంగా తన్నిక్షంచాలని అయు దీ ప్ర న ట్టు రేడియో పాకిస్తాన్ తెలియజేసింది.

సిమ్లా నుంచి వెళ్ళబోయే ముందు పాకిస్తాన్ ప్రజలను చేసిన వాగ్దానాలన్నింటిని పూర్తిజేశానని, మౌలిక సూత్రాలపై రాజీపడ్డ లేదని అయు చెప్పాడు.

మౌలిక సూత్రాల విషయంలో లేదం అంటూలేదని అయు అన్నాడు.

కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్, ఇండియాలకు స్వంత అభిప్రాయాలు వున్నాయి అ సమస్యపై రాజీ అంటూ లేదని శ్రీ భుట్టో పేర్కొన్నాడు.

భారతదేశంలో బంగ్లాదేశ్ సమస్యను గురించి చర్చించడానికి తమ ప్రజలకు హామీ ఇచ్చిన విషయం గుర్తుజేసి సిమ్లా సమావేశంలో ఆ సమస్య తర్వాతకు రాలేదని ప్రెసిడెంట్ అన్నాడు.

"ముఖ్యమైన ముందడుగు"

చండీఘర్, జులై 3—ఇండియా-పాకిస్తాన్ ఒప్పందం దీర్ఘప్రయాణంలో "ముఖ్యమైన మొదటి అడుగు" అని పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ జుల్ఫీ భుట్టో వర్ణించారు.

"ఇది ప్రారంభం మాత్రమే, ఇంకా చాలా దీర్ఘ ప్రయాణం చేయవలసివుంది" అని అయు చండీఘర్ విమానాశ్రయంలో విలేకరులతో మాటాడుతూ చెప్పారు

ఒప్పందం అరవదంపట సంతోషంగా వున్నారా అ అడుగగా "సంతోషం, సంతృప్తి" వంటి పదాలను వాడడం తనకు ఇష్టంలేదని, అంతిమలక్ష్యం సాధించినప్పుడు సంతోషం కలుగుతుందని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అన్నారు.

ఒప్పందం పై వ్యాఖ్యానించడానికి శ్రీ భుట్టో మొదట అయిష్టం వెలిబుచ్చారు. చివరకు చండీఘర్‌లో దేశీయులను పాకిస్తాన్ ప్రజలతో మాట్లాడుతూ, ఇటువంటి విషయాలలో జాగ్రత్తగా వుండాలని గత అనుభవం దేలుతున్నదని, అందువల్ల ఇప్పుడు ఒప్పందంపై వ్యాఖ్యానం ఏమీ చేయబోవడంలేదని శ్రీ భుట్టో అన్నారు.

తాను ఒప్పందాన్ని ఇంకా చదవలేదని అయు అన్నారు. కొద్దిసేపు తరువాత విమానాశ్రయం లో ప్రముఖుల విశ్రాంతి గృహంలో కాఫీ త్రాగుతూ విలేకరుల ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

అంతిమంగా నిర్ణయించవలసింది ప్రజలు గనుక, ఒప్పందంపట ఉభయ దేశాల ప్రజలు ఏమనుకొంటారో చూద్దాం. తమకు కుమారి భుట్టో అభిప్రాయం వెలిబుచ్చారు.

ఎవరి భవిష్యత్తు ఉంటుంది వారి నిర్ణయిస్తారు అని శ్రీ భుట్టో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాడు.

"ఏ ఒక వ్యక్తి శాశ్వత శాంతి తీసుకురాలేడు. ఎవరైనా నిర్ణయించవలసింది ఒక వ్యక్తి కాదు. నిర్ణయం చేయవలసింది ప్రజలు" అని అయు అన్నాడు.

సిమ్లాలో ఎలా వుంది అని అడిగిన ప్రశ్నకు, "కాస్త అసౌకర్యంగా వుంది. భారత దేశం ఇచ్చిన అతిథ్యానికి కృతజ్ఞతలు" అని పాక్ ప్రెసిడెంట్ అన్నారు.

భారతీయ పత్రికలపై వ్యాఖ్యానించమని కోరగా, "ఈసారి భారతీయ పత్రికలు తక్కువగానే ప్రవర్తించాయని" శ్రీ భుట్టో అన్నారు.

విదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్‌తో కలసి శ్రీ భుట్టో ఇక్కడకు వచ్చిన సమయాన విమానాశ్రయంలో ఎంఆర్. హరియానా గవర్నర్, ముఖ్యమంత్రులు, చండీఘర్ చీఫ్ కమిషనర్, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి.ఎన్. కౌల్ స్వాగతం చెప్పారు.

కుమారి బెనజీర్‌కు నారీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. ఆత్మారామ్ స్వాగతం చెప్పారు.

శ్రీ భుట్టో ప్రముఖుల విశ్రాంతి భవనంలోకి వెళ్తున్నప్పుడు, విమానాశ్రయం వద్ద చేరిన కొద్ది మంది హర్షధ్వానాలు చేశారు. చెయి ఊపుతూ పాక్ ప్రెసిడెంట్ ప్రత్యుత్తరం చేశారు

పాకిస్తాన్ విమానంలో మాతృదేశానికి వెళ్ళబోయేముందు శ్రీ భుట్టో శ్రీ స్వర్ణ సింగ్‌తో, ఇతర భారతీయ ప్రముఖులతో కరచాలనం చేశారు

కుమారి బెనజీర్ హర్షం

చండీఘర్, జులై 3— గత రాత్రి సిమ్లాలో జరిగిన ఇండియా-పాకిస్తాన్ ఒప్పందంపట్ల ప్రెసిడెంట్ భుట్టో కుమార్తె కుమారి బెనజీర్ భుట్టో హర్షం వెలిబుచ్చారు.

ఒప్పందంపై వ్యాఖ్యానించమని కోరగా ఆ ఒప్పందంపట్ల హర్షం వెలిబుచ్చారు. ఇండియా-పాకిస్తాన్ మధ్య శాశ్వత శాంతికి విముక్తి పునాది పడిందని అమె అభిప్రాయపడ్డారు

చండీఘర్ విమానాశ్రయంలో స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. ఆత్మారామ్‌తో మాట్లాడుతూ కుమారి భుట్టో తమ అభిప్రాయం వెలిబుచ్చారు.

ఉత్సాహ భరితమైన సన్నివేశం

సిమ్లా, జులై 3—చరిత్రాత్మకమైన ఇండో-పాకిస్తాన్ శాంతి ఒప్పందంపై గత రాత్రి హిమాచల్ భవన్ ప్రధాన హాలులో సరిగా 12.40 నిమిషాలకు సంతకాలు జరిగాయి.

ఈ సమావేశం జర్నలిస్టులకు ఉల్లాసకరమైన అభ్యర్థాన్ని కలిగించింది, జర్నలిస్టులు బసచేస్తున్న గ్రాండ్ హోటలులో వాతావరణం ఒక్కసారి అత్యంత ఉత్సాహభరితంగా మారింది.

విలేకరులు రాత్రి 11.45 గంటలకే హాలు చేరుకుని ఒప్పందంపై సంతకాలు జరిగేవరకు ప్రశాంతంగా వేచి వున్నారు.

మనిషాలున్న హాలులో పోలీసీట్లు శుభ్రంచేసి, ఒక టేబిల్ అమర్చి, ఒక ప్రక్కన రెండు కుర్చీలు వేశారు.

ఒకవైపు గోడకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి చిత్రపటం వున్నది. టేబిల్ మీద పూలకుండీ అమర్చారు.

కొంతమంది విలేకరులు టేబిల్‌మీదనే కూర్చున్నారు. మరికొందరు అన్నటి కన్నులు తెచ్చివేసిన కుర్చీలపై కూర్చున్నారు.

కరీక్షణ సుడ్డ్రు సవిసించింది. కొంతసేపు అవిశ్రాంతమైన ప్రశాంతత నెలకొన్నది.

భుట్టో చెప్పినట్టు 'అంతిమ అంకం' ఒప్పందం కుదిరడానికి గత అయిదు రోజులుగా అవిరళ కృషి చేసిన అధికారులకు సంతోషం కలిగింది.

పాకిస్తాన్, ఇండియా సంతకాలు తెల్పారు. టేబుల్ మీద బ్లాటింగ్ కాగితం, నెంబిలి పెన్నులు ఏర్పాటుచేశారు.

భుట్టో ప్రక్కన పాకిస్తాన్ విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి ఆజీజ్ అహ్మద్, ప్రధాని శ్రీమతి గాంధి ప్రక్కన అమె ప్రధానకార్యదర్శి హక్సర్ విలచున్నారు.

సమావేశ సభ్యులు రంగు దారాలతో పలు రంగుకోటు ధరించిన భుట్టో, సమరు రంగు దారాల చీర ధరించిన ఇందిరా గాంధి హుందాగా మెట్లు దిగి వచ్చారు.

ఉభయ దేశాల ఉన్నతాధికారులు సంతకాల ఉత్సవాన్ని తిలకిస్తూ వెనుక నిలుచున్నారు.

పాకిస్తాన్ రాజకీయ వ్యవహారాల మంత్రి గులాం ముస్తఫా జతోయ్ భుట్టో వెనుక నిలుచున్నారు.

భారత మంత్రులు శ్రీయుతులు జగ్‌జీవన్‌రామ్, ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, వై. బి. చవాన్, స్వర్ణసింగ్ కూడా జతోయితో కలిసి నిలిచారు. శ్రీ చవాన్ తరువాత శ్రీమతి గాంధి కూర్చున్నవైపు వెళ్ళారు.

భుట్టో, శ్రీమతి ఇందిరాగాంధి ఉత్సాహంగా వున్నారు.

ఉభయ నాయకులు రాగానే విలేకరులు జర్నలిస్టులు హర్షధ్వానాలు చేశారు.

ఉభయ నాయకులు ఒప్పందం కాగితాలతో ప్రతిపేజీపై సంతకంచేసి పత్రాలు పరస్పరం అందజేసుకున్నారు.

సంతకాలు పూర్తికాగానే భుట్టో శ్రీమతి గాంధి కరదాలనం చేశారు.

భుట్టో శ్రీమతి గాంధితో పోర్టికో వరకు వెళ్ళి వీడ్కోలు చెప్పారు.

మెట్లు ఎక్కుతూ ఒప్పందంపట్ల తాను సంతృప్తి చెందినట్టు భుట్టో చెప్పారు.

ఆంధ్రజ్యోతి

ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయ నిధి

ఆపన్నుల కిచ్చే ప్రతి రూపాయి
అమోఘమైన ఒక పూజా పుష్పం
అగ్నిబాధితులను మించి
నేడు ఆపన్ను లెవరు ?

మీ విరాళాలు వెంటనే పంపండి

అగ్ని ప్రమాద భీమా పథకం

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు వెల్లడి

దుర్భిక్ష ప్రాంతాలలో మేనెల ఆఖరువరకు 20 కోట్లను ఖర్చు చేసినట్టు రెవిన్యూ పద్దును చర్చకు ప్రవేశపెడుతూ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" వరిపిది) హైదరాబాద్, జులై 3—

ఇటీవల రాష్ట్రంలో జరిగిన అగ్ని ప్రమాదాలలో 25 వేలకు పైగా పూరిండ్లు దగ్ధమైనట్టు, 64 మంది మనుషులు, 400 పశువులు చనిపోయినట్టు, మొత్తంమీద నాల్గు కోట్ల రూపాయల మేరకు ఆస్తినష్టమైనట్టు ముఖ్యమంత్రి నేడు శాసనసభలో ప్రకటించారు.

రెవిన్యూ శాఖ పద్దును ప్రవేశపెడుతూ అగ్నిబాధితుల సహాయానికి ప్రభుత్వం గైకొన్న తర్యలను వివరిస్తూ ప్రభుత్వం తలపెట్టిన ఈ తర్యల నిమిత్తం రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు 30 లక్షలరూపాయల రోలాయిడ్‌పట్టు తెలియజేశారు.

ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసిన ఈ మొత్తాన్ని ఎంచేశారో జిల్లా కలెక్టర్లు జిల్లా విధులనుంచి లేదా అత్యవసర నిధులనుంచి వెచ్చించారని ముఖ్యమంత్రి తెలియజేశారు.

అగ్నిప్రమాద భీమా పథకాన్ని మరింత మేరకు విస్తరించడం కుదరని కూడా ఆయన ప్రకటించారు.

రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలక్రింద కడచిన మే ఆఖరువరకు 20 కోట్లరూపాయల వ్యయం చేసినట్లు, ఈ మొత్తంలో ఆహార ధాన్యాలను ఇచ్చిన సబ్సిడీలను చేర్చుకుంటే అని అన్నారు.

భూ సంస్కరణలు, వట్టిన ఆస్తుల పరిమితి విధింపు చివరంలో గైకొన్న తర్యలను వివరిస్తూ భూములు లేనివారికి 1969 నవంబరు ఒకటవ తేదీనుంచి 1972 మార్చి 31 వరకు 12 లక్షల 39 వేల ఎకరాలు పంచిపెట్టినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

భూముల పంపిణీ కార్యక్రమంవల్ల బలహీనవర్గాలకు కలిగిన ప్రయోజనాలను తెలుసుకొనే నిమిత్తం ప్రభుత్వం సమీక్షకు తలపెట్టిందని అన్నారు.

1972 జులై 4 మంగళవారం
శ్రీ పరీధావినామ సంవత్సర జ్యేష్ఠ బహుళ అష్టమి
అష్టమి: రా॥ 7_52 రేవతి: రా॥ 3_58
వర్జ్యం: సా॥ 4_39 నుంచి 6_09 వరకు

* * *

1972 జులై 5 బుధవారం
శ్రీ పరీధావి నామ సంవత్సర జ్యేష్ఠ బహుళ నవమి
నవమి: సా॥ 5_29 ఆశ్విని: రా॥ 2_16
వర్జ్యం: రా॥ 10_33 నుంచి 12_02 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

సిమ్లా ఒడంబడిక

ప్రతిష్టంభనతో సిమ్లా శిఖరాగ్రసభ సమాప్తి చెందినట్టు పాక్ ప్రెసిడెంట్ పత్రికా విలేకరులకు స్వయంగా చెప్పినమీదట ఒక ఒడంబడిక కుదరడం సంతోషంతోపాటు ఆశ్చర్యాన్ని కలిగించ నక్కరలేదు.

రెండున్నర దశాబ్దాలుగా— దేశవిభజన జరిగిన మరుక్షణంనుంచి భారత ఉపఖండాన్ని సంక్షోభపరుస్తున్న శత్రుత్వానికి స్వస్తి చెప్ప వలసిన సమయం వచ్చింది. ఈ పని జరగక పోతే, మొత్తం ఉపఖండానికే శాంతిలేదు, ప్రగతిలేదు. భవిష్యత్తులేదు. తన కిష్టమైనా, కష్టమైనా, "ఇండియాపై వెయ్యేళ్ళ యుద్ధం" అని ఒకనాడు ప్రగల్భాలు పలికిన భుట్టో పయితం ఇటీవల ఈ నగ్నసత్యాన్ని గుర్తించక తప్పడంలేదు.

ఈ పరిస్థితిలో సిమా శిఖరాగ్రసభ విజయగానే ప్రతిష్టంభనతో సమాప్తి చెందితే, ఇండియాకంటె మిన్నగా బహుశా పాకిస్తాన్ నష్టపడి వుండేది. అందువల్లనే చిట్టచివరి క్షణంలో ఒక ఒడంబడికపై సంతకాలు జరిగాయి.

మన ఉభయదేశాల మధ్యగల వివిధ సమస్యలలో ఒక్కదాన్ని కూడా ఈ ఒడంబడిక పరిష్కరించడం లేదనుకోండి. అయినా, ఇది ఆహ్వానించదగు ఒడంబడిక, హర్షించదగు ఒడంబడిక.

మరొక, లేదా మరికొన్ని శిఖరాగ్ర సభలకు అవకాశాన్ని మిగల్చడమే ఈ ఒడంబడికలోని విశేషంకాదు. అంతకు మించిన రెండు విశేషాలు దీనిలో వున్నాయి.

మన ఉభయదేశాల మధ్యగల సమస్యల పరిష్కారానికై సాయుధబల వినియోగ విసర్జనకు ఈ ఒడంబడిక ద్వారా ఉభయ పక్షాలు అంగీకరించాయి.

మన ఉభయదేశాల మధ్యగల సమస్యల పరిష్కారానికి ఉభయపక్షాల మధ్యనే కృషి జరగాలని, దీనితో మూడవ పక్షానికి ఎటి ప్రమేయం వుండరాదని ఈ ఒడంబడిక నిర్దేశిస్తున్నది.

ఈనాడు కాకపోతే, మరొక నాటికైనా అన్ని సమస్యల సామరస్యపూర్వక పరిష్కారానికి ఈ ఒడంబడిక పునాదిని వేస్తున్నదని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. ఇది మన ఉపఖండం చరిత్రలోనే నవశకానికి నాందీ వచనాన్ని పలుకుతున్నదని చెప్పడానికైనా సందేహించ నక్కరలేదు

ఉభయ ప్రభుత్వాలు ధ్రువపరచిన తర్వాతగాని సిమ్లా ఒడంబడిక అమలులోకి రాదనుకోండి మన ప్రభుత్వానికి సంబంధించినంత వరకు దాని ధ్రువీకరణ ముమ్మాటికి తథ్యం. ప్రతిపక్షాలు సయితం దాని ధ్రువీకరణకు ఆక్షేపణ తెలపగల అవకాశం బహుశా లేదు.

పోతే, పాక్ ప్రభుత్వమైనా దాని ధ్రువీకరణను నిరాకరించబోదనే అనుకోవాలి. తాను కోరినట్లు తమ యుద్ధ ఖైదీలను ప్రెసిడెంట్ భుట్టో సాధించలేకపోయినా, గత డిసెంబరు యుద్ధంలో తాము కోల్పోయిన భూభాగాలనుంచి ఒక్క కాశ్మీర్ రంగాన్ని మినహాయిస్తే, తక్కిన రంగాలలో తాము కోల్పోయిన భాగాలనుంచి, భారత సాయుధ బలాల ఉపసంహరణను ప్రెసిడెంట్ భుట్టో సాధించగలిగారు. కాశ్మీర్ విషయంలో ఇప్పటికి కూడా తనకు "పట్టు" తప్ప "విడుపు" లేదని సిమ్లా చర్చల సందర్భంలో ఆయన రుజువు చేసుకున్నారు. ఈ రెండు కారణాలవల్ల సిమా ఒడంబడికను పాక్ ప్రభుత్వం (బహుశా పాక్ నేషనల్ అసెంబ్లీ కూడా) ధ్రువీకరించవచ్చు.

కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ వైఖరి మారనంతవరకు మన ఉభయదేశాల మధ్య వివాదాలు తెగనిమాట నిజమే అయితే, ఇన్నేళ్ళుగా కాశ్మీర్ విషయమై కలహిస్తూ వచ్చిన పాకిస్తాన్ ఒక్కసారిగా తన ధోరణి మార్చుకొనడం కష్టం. అందుకు కొంత సమయం పడుతుంది.

సిమ్లా ఒడంబడిక పాక్ ప్రెసిడెంట్, ఇండియా ప్రధానుల రాజనీతికేకాక, వారి వాస్తవిక దృష్టికి, వారి కార్యదక్షతకు విజయం, వివాదాల పరిష్కారానికి, శాంతి సామరస్యాల సాధనకు అది మార్గాన్ని ఎంతగానో సుగమం చేసింది.

ఆంధ్రజ్యోతి

ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయ నిధి

విజయవాడ, జులై 3— ఆంధ్రప్రదేశ్‌లోని అగ్నిబాధితుల సహాయార్థం "ఆంధ్రజ్యోతి" ప్రారంభించిన నిధికి నేడు కొత్తగా అందిన విరాళాల వివరాలు ఈ దిగువ ప్రచురిస్తున్నాము:

నిన్నటి మొత్తం	80,961.89
శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, సినీ నటుడు, హైదరాబాదు	1,000.00
మెస్సర్స్ పెనుగొండ కామరాజు అండ్ సన్స్, విజయవాడ	250.00
శ్రీ రొయ్యూరు క్రిష్ణమూర్తి, ఏలూరు	60.00
శ్రీశ్రీ సచ్చిదానందస్వామి, సాంఘిక సేవా అసైనేషన్ కమిటీ, పాయకరావుపేట	32.00
డా॥ ఈడ్పిగంటి రాధాకృష్ణరావు, పెదమదాలి	25.00
టెలిఫోన్స్ ఎక్స్ఛేంజి సిబ్బంది, పామర్రు కోట	25.00
హెడ్ పోస్టాఫీసు సిబ్బంది, హనుమకొండ	20.00
శ్రీ పి. రామిరెడ్డి అమదగూడు	15.00
శ్రీ తిణుకు మల్లికార్జునరావు విజయనగరం	11.00
శ్రీ గోపాల కృష్ణ హనుమకొండ	10.00
శ్రీ కొల్లి హనుమంతరావు విజయవాడ	10.00
శ్రీమతి అదిగోపుల కాంతలక్ష్మి విజయవాడ	10.00
శ్రీ పూడిపెద్ది సాంబమూర్తి శ్రీకాకుళం వారి ద్వారా	10.00
శ్రీ కె. సూర్యనారాయణ శ్రీకాకుళం	10.00
శ్రీ గొల్లపల్లి వెంకటరావు శ్రీకాకుళం	10.00
శ్రీ విశ్వేశం, రణస్థలం,	5.00
శ్రీ ఎం. జగన్నాథరావు శ్రీకాకుళం	5.00
శ్రీ పి. సిహెచ్. శాస్త్రి రణస్థలం,	5.00
శ్రీ వి. వి రమణ, బాదంగి,	5.00
శ్రీ వి. జె ముక్త, బాదంగి	5.00
శ్రీ జి పద్మనాభయ్యమూర్తి, శ్రీకాకుళం,	5.00
శ్రీ డి. రామచంద్రరావు, షేర్ మహమ్మద్ పురం,	5.00
శ్రీ సిహెచ్. మోహనరావు శ్రీకాకుళం	5.00
శ్రీ వెంకటప్పల నాయుడు, పుష్పోత్తపురం	5.00
శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు, ఇచ్ఛాపురం	5.00
శ్రీ రావెల్ల క్రిష్ణారావు, ఏజెంటు ఆంధ్రజ్యోతి, గొకినెవలి	5.00
నిడ్జాన పబ్లిక్ లైబ్రరీ, గోకినెవల్లి	5.00
శ్రీ ఎస్. రామశేషాద్రిశాస్త్రి పైర	5.00
శ్రీ జి. వెంకయ్య, హైదరాబాదు	5.00
శ్రీ వి. కృష్ణమూర్తి, హైదరాబాదు	5.00
శ్రీమతి బరిగాడ విజయలక్ష్మి, శ్రీకాకుళం	5.00
శ్రీ కొమ్మ, పెద్దపల్లి	5.00
శ్రీమతి జి. లక్ష్మీ వెంకటేశ్వరరావు, మండపేట	5.00
శ్రీ ఎం వెంకయ్య పి. అండ్ టి, డిపార్టుమెంటు విజయవాడ	5.00
శ్రీ కె. సుబ్రహ్మణ్యంబోసు, పి. అండ్ టి. డిపార్టుమెంటు, విజయవాడ	5.00
శ్రీ పి. జగన్నాథరావు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొవ్వూరు	5.00
నేటి మొత్తం	82,554.89

ఇండియా పాకిస్తాన్ ఒప్పందంపై బంగ్లా రేడియో మౌనం

న్యూఢిల్లీ, జులై 3— అయిదు రోజుల శిఖరాగ్ర చర్చల అనంతం సిమ్లాలో ఇండియా పాకిస్తాన్ దేశాల మధ్య కుదిరిన శాంతి ఒప్పందం గురించి, బంగ్లాదేశ్ రేడియో నోట్ల వ్యాఖ్య లేకుండా వార్త ప్రసారం చేసింది.

బొంబాయిలో సినీ నిర్మాత మహేష్ కౌల్ కాలధర్మం

బొంబాయి, జులై 3— ప్రఖ్యాత హిందీ దర్శకుడు చిత్ర నిర్మాత శ్రీ మహేష్ కౌల్ నిన్న అనుస్థితిలో మరణించారు.

ఆయన వయస్సు 61 సంవత్సరాలు.

ఆయనకు భార్య కుమారుడు, కుమార్తె వున్నారు.

"శాంతియుత సంపత్రింపుల యుగానికి ఇది నాంది"

ఇండియా, పాకిస్తాన్‌ల ఒప్పందాన్ని ప్రశంసిస్తూ దేశంలోని వివిధ పార్టీల నాయకుల వ్యాఖ్య

అయితే, ఈ ఒడంబడికద్వారా దేశాన్ని తాకట్టు పెట్టినట్టు జన సంఘం నాయకుల విమర్శ

సిమ్లా, జులై 3—

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య సిమ్లాలో కుదిరిన శాంతిఒప్పందం పట్ల ప్రతిపక్షాలకు చెందిన వివిధ నాయకులు హర్షం ప్రకటించగా, జనసంఘ్ పార్టీ నాయకులు విమర్శించారు.

ఇటువంటి విద్యుద్ధ్వంసాన్ని సాధించడంలో విజయం సాధించిన శ్రీమతి గాంధీ భుట్టోలను అభినందించవలసి వున్నదని స్వతంత్ర పార్టీ మాజీనాయకుడు ఆచార్య రంగా అన్నారు.

చివరిక్షణంలో చారిత్రక తీర్మానాన్ని ఇండియా-పాకిస్తాన్ వివాదం పరిష్కారానికి శాంతియుత సంప్రతింపుల శకాన్ని ఆరంభించిన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని ఆయన అభినందించారు.

ఒప్పందాన్ని పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ ఆమోదించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఉభయ దేశాలమధ్య వివాదాలను పరిష్కరించుకోవడానికి మూడవదేశం జోక్యం లేకుండా ముఖాముఖి చర్చలద్వారా పరిష్కారం అన్వేషించిన వైఖరిని ఆయన మెచ్చుకున్నారు.

సురేంద్ర మోహన్

ఇండియా, పాకిస్తాన్ మధ్య వివాదాలను ద్వైపక్షిస్థాయిలో శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న విధ్యుక్తంవల్ల బోషట పార్టీ నాయకుడు శ్రీ సురేంద్రమోహన్ హర్షం వెలిబుచ్చారు.

అయితే భుట్టో బంగ్లాదేశ్‌ను గుర్తించేవరకు శాశ్వత శాంతి సాధ్యంకాదని ఆయన అన్నారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి ఆశాభావం

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం, ముందు ముందు ఇతర సమస్యల పరిష్కారానికి శాశ్వత శాంతిపాలనకు తొడ్పడగలదన్న ఆశాభావాన్ని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ బరకతుల్లాఖాన్ వ్యక్తంచేశారు.

ఈ సందర్భంలో మనకందరికీ ఎంతో సంతోషంగా వున్నది. అని ఆయన రాష్ట్ర అసెంబ్లీలో చెప్పారు.

"దేశాన్ని తాకట్టు పెట్టడమే"

సిమా ఒప్పందం దేశాన్ని తాకట్టు పెట్టడమేనని జనసంఘ్ నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ అన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధీ భారత ప్రజలను, పాయుత దళాలను "పూర్తిగా మోసం" చేశారని ఆయన అన్నారు.

"మా భయం నిజమయింది భుట్టో జేలు నుంచి విడుదలకావడానికి శ్రీమతి గాంధీని బెదిరించారు. తనకు ఇష్టమైన ఒప్పందం చేసుకొన్నారు. అని ఆయనన్నారు.

దేశ ఈ "నల ఒప్పందా"నికి వ్యతిరేకంగా కొన్నారు. అని ఆయనన్నారు.

ఇండియా సాధించిన ప్రధాన విజయం

శాంతియుతంగా సమస్యల పరిష్కారానికి పాకిస్తాన్ సమ్మతిపట్ల అభిజ్ఞవర్గాల వ్యాఖ్య

సిమ్లా, జులై 3—

ఉభయ దేశాల మధ్య సమస్యలను శాంతియుత, ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకొనడానికి, బలప్రయోగ విసర్జనకు పాకిస్తాన్ అంగీకరించడమే, దానితో ప్రస్తుతం కుదిరిన ఒప్పందం ద్వారా ఇండియా సాధించిన ప్రధాన విజయమని ఇక్కడ అభిజ్ఞవర్గాలు వ్యాఖ్యానించాయి.

శాంతి నెలకొల్పడానికి ఇండియా ప్రయత్నిస్తూ వచ్చిన రెండు మౌలికమైన సూత్రాలు ఉభయ దేశాలు బలప్రయోగం విసర్జించడం, ఉభయ దేశాల సమస్యలను ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకొనడం.

ఈ రెండవ ప్రతిపాదనకు పాకిస్తాన్ అంత తేలికగా అంగీకరించలేదని, అసలు స్వకీయ సమస్యలపై మధ్యకి వెళ్ళరాదన్న మూడవకు పాకిస్తానీ ప్రతినిధి వర్గం పైచేయి సాధించినదని, ప్రత్యామ్నాయంగా మూడవశక్తి మధ్యవర్తిత్వాన్ని కోరినవని ఈ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ వైఖరిని విసర్జించవలసిందిగా ఇండియా తుదకు పాకిస్తాన్‌ను ఒప్పించగలిగిందని వీరు వ్యాఖ్యానిస్తున్నారు.

ఇండియాపై పరోక్షంగా మూడుసార్లు పాకిస్తాన్ సాగించిన దురాక్రమణ తర్వాత సమతిత్వారా, ఆగ్నేయాసియా రక్షణ సంధి ద్వారా, "సెంటో" రక్షణ సంధి ద్వారా ఇండియాపై వత్తిడి తేవడానికి చేసిన ప్రయత్నాలు, అలాగే అమెరికా ద్వారానో లేదా చైనా ద్వారానో వత్తిడి తేవడానికి చేసిన ప్రయత్నాలు ఉభయ దేశాల మధ్య అభిప్రాయానికి మూలమని వారు అంటున్నారు.

పాకిస్తాన్ ఎప్పుడూ విద్యుద్ధ్వంసాన్ని వ్యతిరేకిస్తూ వచ్చింది. అయితేఇలాంగా ఇండియా ప్రతిపాదన లగ్గింది. సమస్యల పరిష్కారానికి బలప్రయోగానికి దిగబోనని పాకిస్తాన్ అంగీకరించడమేగాక, భారతదేశ జాతీయ సమైక్యతను, ప్రాదేశిక సమగ్రతను గౌరవించడానికిహామీ అంగీకరించింది.

"నేనల ఉపసంహరణలో పాకిస్తాన్‌కు విజయం

నేనల ఉపసంహరణకు సంబంధించి, పాకిస్తాన్ లాభించినదని చెప్పవచ్చు. ఇండియా ఆధీనంలో వున్న నేలాది చదరపు మైళ్ళ భూభాగం మంచి ఇప్పుడు ఇండియా సేనలు ఖాళీచేయవలసివుంటుంది.

అయితే 1971 డిసెంబర్ 17 నాటికి ఉన్న యథాతథస్థితి ఇండియా కాపాడు కోగలుగుతుంది.

కాశ్మీర్ పరిధ్యంతంలో ఇండియాసేనలు పైదాలాలనుంచి పాకిస్తాన్ ఒత్తిడి తెచ్చింది. కాని ఇండియా అంగీకరించలేదని అభిజ్ఞ వర్గాలు భావిస్తున్నాయి.

23 ఏండ్లనాటి భారత నాయకుల కల

ప్రధాన సమస్యల పరిష్కారానికి బలప్రయోగవద్ధతులు విడనాడాలని ఇండియా, పాకిస్తాన్‌లు అంగీకరించిన సిమా సంధి, 23 ఏండ్లనాడు భారతదేశం తన్నుకలను పాక్షికంగా నెరవేర్చినట్టు అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

ఉభయదేశాలు విద్యుద్ధ్వంసం కుదుర్చుకుని, ఉభయుల వివాదాలను అంగీకృత శాంతియుత మార్గాలద్వారా, మధ్యవర్తిత్వం ద్వారా లేదా సర్వసంధి మధ్యవర్తిత్వంద్వారా పరిష్కరించుకోగలమని ప్రకటించాలని 1949 డిసెంబరులో నాటి ప్రధాని పండిట్ జవహర్ నెహ్రూ మొదటిసారిగా నాటి పాకిస్తానీ ప్రధాని లియాఖత్ అలీఖాన్‌కు సూచించారు.

తూర్పు పాకిస్తాన్‌లో మత కలోరాలవల్ల ఉద్రిక్తత ఏర్పడి, ఇండియాలో వాటి పరిణామాలు కానవస్తున్న సమయంలో నెహ్రూ పై సూచన చేశారు.

అనాడు ఇండియానుంచి పాకిస్తాన్‌కు, పాకిస్తాన్ నుంచి ఇండియాకు శరణార్థుల యాత్ర ప్రారంభమైంది, ఇక రెండు దేశాలు యుద్ధానికి దిగబోతున్నట్లు వదంతులు వ్యాపించాయి

అప్పుడు పండిట్ నెహ్రూ ఈసమస్యపై, మరొక సమస్యపైగాని యుద్ధానికి దిగాలన్న కాంక్ష ఇండియాకులేదని పాకిస్తాన్‌కు హామీ ఇచ్చారు.

కాగా, కాశ్మీర్ సమస్యను బలప్రయోగం ద్వారా పరిష్కరించుకోవాలని ఆశించిన పాకిస్తాన్ నెహ్రూ సూచనను తిరస్కరించింది.

లియాఖత్ అలీఖాన్ యిలా అన్నారు: ప్రకటనం ద్వారా గాక ప్రధాన వివాదాలకు సుష్టమైన పరిష్కార మార్గం కనుగొనడం ద్వారా మాత్రమే ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య శాంతి సుసాధ్యం."

1951 నవంబర్ నాటికున్న నెహ్రూ తిరిగి ఉద్యుద్ధ్వంసం ప్రతిపాదనచేశారు.

ఈ సంధి సమస్యపై ఉభయదేశాల ప్రధానుల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నాయని 1956 ఆగస్టు 14 నాటి పత్రికా సమావేశంలో నాటి పాకిస్తాన్ విదేశాంగ కార్యదర్శి శ్రీ సాదిక్ అలీఖాన్ చెప్పారు.

విద్యుద్ధ్వంసం సూచనను దాటవేస్తూ, మరొక పాకిస్తానీ ప్రధాని మహ్మద్ అలీ 1953 ఎప్రిల్‌లో ఇండియా—పాకిస్తాన్‌లకు ఉమ్మడి రక్షణ వ్యవస్థ ఏర్పరచాలని సూచించారు.

1959 జనవరిలో ఇదే సూచనను అమెరికాలో పాకిస్తాన్ రాయబారి పునరుద్ఘాటించారు.

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌ను ఇండియా సంతృప్తి పరచగలిగితే ఇండియాపై దాడిని తప్పక దాడిగానే ఎదిగజేస్తామని పాకిస్తాన్ రాయబారి అన్నారు

1959 సెప్టెంబరున 1వ తేదీన పాలం విమానాశ్రయంలో నెహ్రూను కలుసుకున్నపుడు ఆనాటి పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఇదేసూచన చేశారు.

ఇండియా ప్రత్యేక సంధులకు విముఖమైనందున, ఈ సూచనను ఇండియా ఆమోదించలేదు.

1963 డిసెంబరులో సిమితి జనరల్ అసెంబ్లీలో మాట్లాడుతూ అయూబ్‌ఖాన్, కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయ హక్కు, ఇండియా గుర్తించినట్లయితే ఉద్యుద్ధ సంధిపై సంతకం చేస్తానని సూచించారు.

ఆరవ తేదీన ఢిల్లీలో ప్రధాని పత్రికా గోష్ఠి

సిమ్లా, జులై 3— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జులై ఆరవ తేదీన ఢిల్లీలో పత్రికా విలేకరులతో గోష్ఠి జరుపుతారు.

జనవాక్కు

బెల్లంపల్లిలో కళాశాల స్థాపనావశ్యకత

అదిలాబాద్ జిలా బెల్లంపల్లిలో మూడు హైస్కూళ్లున్నాయి. ఒకటి గర్ల్స్ హైస్కూల్, ఒకటి బాయ్స్ హైస్కూల్, ఒకటి కో ఎడ్యుకేషన్ హైస్కూల్. ప్రతి సంవత్సరం ఈ మూడు స్కూల్స్ లోను (స్కూల్ ఫైనల్ పరీక్షలో పాసవ్ అవుతున్నారు. వీరిలో సుమారు వందమంది విద్యార్థులు కాలేజి లేకపోవడంచేత కళాశాల విద్యావకాశాలను కోల్పోతున్నారు.

విద్యార్థులు, తల్లిదండ్రుల ఆశలను, ఆశయాలను తీర్చడానికి బెల్లంపల్లిలో వెంటనే కాలేజిని నెలకొల్పవలసిన విద్యాశాఖాధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కె. చంద్రశేఖర్,
స్టేషన్ రోడ్డు, బెల్లంపల్లి

అగ్నిమాపక దళాలు

ప్రభుత్వం, తాలూకా, పట్టణ ప్రజల అవసరాన్ని గుర్తించి, తరచుగా జరిగే అగ్నిప్రమాదాల నివారణకు పకాలంలో చర్యలు తీసుకోవడానికి వీలుగా, అగ్నిప్రమాద నిరోధక సాధనాల సంఖ్యను పెంచి తగు శిక్షణం దివి ఏర్పరచి, తెనాలి అగ్నిప్రమాద నివారణ కేంద్ర స్థాయిని పెంచవలసిందిగా కోరుతున్నాను.

ధరణికోట రామలింగేశ్వరరావు,
తెనాలి, గుంటూరు జిల్లా

పశుగ్రాసం కొరత

కృష్ణా జిలా జగయ్యపేట, నందిగామ తాలూకాలలో పశువులు గ్రాసం లేక దిక్కులేక దిమ్మరిల్లిపోతున్నాయి, ఏ ఎక్కడచూసినా గడ్డిపూచి కనుపించదు.

నోరులేని ఈ జీవరాసులకు గల ప్రాధాన్యం అందరకు తెలిసినదే ప్రభుత్వ యంత్రాంగం ఇంతవరకు ఈ జీవద్వారాల గురించి ఆలోచించినట్లు కాని వీటి ప్రాణరక్షణార్థం హడావుడిగా గ్రాసాన్ని తెప్పించే విధానాలను పరిశీలిస్తున్నట్లుకాని లేదు.

నోరులేని ఈ పశుసంతతి కుప్పలు కుప్పలుగా కూలి పడిపోకముందే ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం వెంటనే శ్రద్ధచూపి కావలసిన గ్రాసాన్ని పుష్కలంగా అందించే స్థలాలనుంచే హడావుడిగా తెప్పించి జగ్గయ్యపేట, నందిగామ తాలూకాలలో వి గ్రామాలకు సరఫరా చేయవలసని ప్రార్థిస్తున్నాను.

వి. ఆర్. జి, కె. ఎం. ప్రసాద్,
కానూనత్కుడు, ముక్త్యాల, కృష్ణా జిలా

రాశిఫలం

4_7_1972 మంగళవారం

1894 శక ఆషాఢ 13

రాహుకాలం: సా 3.00 ల 4.00
యమగండం: వ. 9.00 ల 10.30 ఉ 1.30 ల 3.00
దుర్ముహూర్తం: వ. 8.18 ల 9.9 సా. దు. రా. 11.57 ల 12.49

తిథి: అష్టమి రాత్రి 7.51 రేవతి రాత్రి 3.58

సామాన్య ఉష్ణంగాను, దరలు పెరగడం తగ్గుతుంది. రాజకీయవనులను పాటించడానికి తగాదాలు ఋణాలు పరిష్కారానికి, వాణ్యాలకు, పురాతనవస్తు సేకరణకు శుభం. ప్రయాణాలకు అశుభం. వస్త్ర క్రయ విక్రయాలకు, ధాన్యం అమ్మడానికి, కొనడానికి, విత్తనాలు చల్లడానికి శుభం.

ఈనాడు జన్మించినవారు బాల్యంలో సుఖపడేవారు, కుటుంబాలను మిత్రులను అనుభవించేవారు అవుతారు.

మేషరాశి: ప్రయాణం అనుకూలించదు. అధికారుల ఒత్తిడి ఋణబాధి, కుటుంబంలో అశాంతి. ఆస్తిసంబంధమైన వివాదాలు. బాధ్యతలతో అభిప్రాయ భేదం.

వృషభం: ఆరోగ్యకరం తగ్గుతుంది. ప్రధానమైన సమస్యలను వాయిదా వేయడం శుభం. ప్రయాణంలో అశాంతి. వృత్తి ఉద్యోగం ఉత్సాహం.

మిథునం: అశుభమైన కాలం. నూతన యత్నాలకు ఆటంకం. శరీర సౌఖ్యం తగ్గుతుంది. ప్రయాణంలో అసౌకర్యం. వృత్తిలో మాంద్యం బాధ్యతలతో వివాదం.

కటకం: కుటుంబ సుఖం తక్కువ. ప్రయాణం అనుకూలం. విద్యలో మాంద్యం. ఆస్తి సంబంధమైన వివాదాలు. వృత్తిలో, ఉద్యోగంలో విరుద్ధాహం. బాధ్యతలతో వివాదం.

సింహం: చంద్ర దుస్థితి. నూతన కార్యాలనుయత్నించరాదు. ప్రయాణం ఉపకరించదు. విద్యలో మాంద్యం, వృత్తి ఉద్యోగాలలో అధికారుల విరోధం.

కన్య: దైవిక కార్యాలను చేపట్టడం శుభం. కుటుంబ సుఖం తక్కువ. ప్రయాణంలో అసౌకర్యం. ఆస్తిసంబంధమైన వివాదాలు బిడ్డలకు అనారోగ్యం.

తుల: కుటుంబంలో వివాదం. ధనలాభం. ప్రయాణం విడువయోగం. నూతన కార్యాలను ప్రారంభించరాదు. దైవిక కార్యాలను చేపట్టవచ్చు.

వృశ్చికం: కుటుంబంలో సుఖం తక్కువ, ధనలాభం హెచ్చు. ప్రయాణం విడువయోగం. విద్యలో మాంద్యం. పంతానికి అసౌకర్యం. వృత్తి ఉద్యోగాదులలో అధికారుల ఒత్తిడి. వ్యాపారంలో శుభసూచన.

ధనుస్సు: కుటుంబంలో వివాదం. శరీర ఆరోగ్యం తగ్గుతుంది. ప్రయాణం విడువయోగం. విద్యలో మాంద్యం, బిడ్డలవలన సుఖం. ధనవ్యయంవృత్తి బాధ్యతలో సమ్మతి.

మకరం: కుటుంబ సుఖం తక్కువ, ధన సంబంధమైన బాధ్యతలు కష్టిస్తున్నాయి దైవిక కార్యాలను చేపట్టడం సుఖం. ప్రయాణం విడువయోగం.

కుంభం: మనశ్శాంతి తగ్గుతుంది. ప్రతి పనిలోను ఆటంకాలు. ఆస్తిక చిక్కులు ప్రయాణం విడువయోగం. ఆస్తి సంబంధమైన వివాదం. బాధ్యతలలో అభిప్రాయభేదం వ్యాపారనష్టం.

మీనం: శరీర ఆరోగ్యం. కుటుంబంలో శాంతి తగ్గుతుంది. విద్య మాంద్యం. బిడ్డలవలన ఆశాంతి. వ్యాపారం చిక్కులు. నూతన ఆర్థిక బాధ్యతలవలన ఆటంకాలు.

—చల్లావారు

సుస్థిర శాంతికి భారత, పాకిస్తాన్‌ల సంకల్పం

(1 వ పేజీ తరువాయి)

లేదా బలప్రయోగానికి గాని పరస్పరం దిగరాదని అంగీకరించాయి.

క్రమంగా, అంచెలవారీగా ఉభయ దేశాల మధ్య సంబంధాలను పునరుద్ధరించి మామూలు స్థాయికి చేర్చేందుకు ఉభయ దేశాల మధ్య విమాన ప్రయాణాలతో సహా విమానయాన సంబంధాలు, కమ్యూనికేషన్ పోస్టల్, టెలిగ్రాఫ్ సముద్రయాన, భూమార్గ సంబంధాలు, పరిహార్తు కేంద్రాలు పునరుద్ధరించేందుకు తర్చలుతీసుకోవాలనిఅంగీకరించారు.

పరస్పరం దేశ పౌరుల ప్రయాణ సౌకర్యాలు పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉభయదేశాలు అంగీకరించాయి.

వాణిజ్యం, ఆర్థిక సహకారం

వాణిజ్యం, ఆర్థిక, తదితర అమోదయోగ్యమైన రంగాలలో సహకారం అభివృద్ధిపరచడానికి పరస్పరం పునరుద్ధరించాలని అంగీకరించారు.

ఉత్తర కశ్మీరు, సాంస్కృతిక రంగాలు ఉభయులూ ఎప్పటికి యిచ్చి పుచ్చుకునే పద్ధతిని పెంపొందించాలని ఉభయ దేశాలు అంగీకరించాయి.

అవసరమైన వివరాలు సంకలించి సిద్ధపరచుకునేందుకు అప్పుడప్పుడూ ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలు సమావేశమవుతూ వుంటాయి.

ఈ ఒప్పందాన్ని తమతమ రాజ్యాంగ సంబంధమైన పద్ధతులకు అనుగుణంగా ఉభయ దేశాలు ధృవీకరించవలసి వుంటుంది. ధ్రువీకరణ పత్రాలు పరస్పరం అందుకొన్న దినమున, ఆ తేదీనుంచి ఈ ఒప్పందం అమలులోకి వస్తుంది.

భవిష్యత్తులో సమావేశాలు

భవిష్యత్తులో పరస్పరం వీలుచూచి మరల సమావేశం కావాలని శ్రీమతి ఇందిరా గాంధీ భుట్టో అంగీకరించారు.

తరలిగా ఉభయపక్షాల ప్రతినిధులు యుద్ధ ఖైదీల మార్పిడి, నిర్బంధంలో వున్న పౌరుల మార్పిడితో సహా సుస్థిర శాంతి, సత్సంబంధాల పునఃస్థాపన, జమ్మూ-కాశ్మీరు సమస్య అంతిమ పరిష్కారం, దౌత్య సంబంధాల పునరుద్ధరణకు సంబంధించి అవసరించతవలసిన విషయాలు, ఎప్పుడు గురించి చర్చించడానికి సమావేశమవుతారు.

అయితే ఏ ఒక్క సమస్యా పరస్పరం విభేదాలు వున్నప్పటికీ న్యాయబద్ధ సంబంధమైన భాష్యాలు చెప్పినప్పటికీ పరిస్థితిని ఎక్కడికంగా కాడుమాడు చేయడానికి ప్రయత్నించరాదని ఉభయదేశాలు అంగీకరించాయి.

బంగ్లాకు ఆగస్టులో పాకిస్తాన్ గుర్తింపు

సిమ్లా, జులై 3— బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ ఆగస్టు నెలలో గుర్తించవచ్చునని తెలిసింది.

నిన్న రాత్రి చరిత్రాత్మకమైన ఇండో-పాకిస్తాన్ సంధిపత్రంపై సంతకాలు జరిగిన తరువాత కొంతమంది విదేశీ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పాకిస్తాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు పైవిషయం వెల్లడించారు.

పాకిస్తాన్ యుద్ధఖైదీల విడుదల సమస్యకు ఈ తర్కం కొత్త పలువు కాగలదని, అయితే ఈ సమస్యను ప్రస్తుతపు ఒప్పందంలో తేల్చలేదని ఆ ప్రతినిధి అన్నారు.

యుద్ధ ఖైదీల విడుదల సమస్య గురించి బహుశా ఆగస్టు-సెప్టెంబర్‌లో చర్చలుజరగవచ్చునని ఆయన అన్నారు.

ఖైదీల విడుదలకు బంగ్లా ప్రధాని రహమాన్ అనుమతి అవసరంలేదా అన్న ప్రశ్నకు ఆ ప్రతినిధి నిజమేనని అంగీకరించారు.

ఒప్పందం ప్రకారం పాకిస్తాన్, డిసెంబర్ యుద్ధంలో ఆక్రమణలో వున్న 12177 చదరపుమైళ్ళ భూభాగంలో, ఇండియాలో అక్రమించిన 692 చదరపు మైళ్ల ప్రాంతం నుంచి ఖాళీచేస్తుందని ప్రతినిధి చెప్పారు.

కాగా ఇండియా స్వాధీనపరచుకున్న మొత్తం 5616.06 చదరపు మైళ్ల భూభాగంలో 5139.10 చదరపు మైళ్ల పాకిస్తానీ భూభాగాన్ని ఖాళీ చేస్తుందని అన్నారు.

పోతే ప్రస్తుతానికి ఇండియా తన సేనలను జమ్మూ-కాశ్మీర

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి కృషి

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. ప్రకటన

హైదరాబాద్, జులై 3—

ఎక్కువ చేయలేకపోయినా కనీసం హరిజనులకు కలిగించే సౌకర్యాలు వారికి అందజేస్తున్న సహాయం మేరకు అయినా మత్స్య పారిశ్రామికులకు సహాయ సహకారాలు అందజేసి వారి జీవన విధానాన్ని మెరుగుపరచి మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేయగలదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు ఇక్కడ ప్రకటించారు.

మత్స్యపారిశ్రామికులనుంచి ప్రభుత్వానికి ఆదాయం లేకున్నా దుర్బలవర్గాలకు చెందినవారికి సహాయం చేయడం ఎంతో అవసరమని, వారిద్వారా, వారు నివసిస్తూ వున్న పరిశ్రమద్వారా ఆదాయం ఎప్పటికో వస్తుంది అని మంత్రి అన్నారు.

వారి అభివృద్ధిని వారి పరిశ్రమాభివృద్ధిని కూడ మనం సమర్థవంతంగా చేపట్టాలంటే జాబ్లి హౌజులో జరిగిన మత్స్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ అన్నారు.

సదస్సుకు మత్స్య పరిశ్రమశాఖ మంత్రి శ్రీ మందలి వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించారు.

మత్స్య పరిశ్రమాభివృద్ధికి మన ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకన్నా చాల తక్కువ మొత్తం కేటాయించిందని అంతకుముందు వ్యక్తులు వెల్లడించిన అభిప్రాయాలు ప్రస్తావించి, అదే ఎందుకు అనుకోవాలి, మనం నాగార్జున సాగర్‌కు 150 కోట్ల రూపాయల మొత్తాన్ని పెట్టాం. ఈ రాష్ట్రం ఇంత ధనం నీటిపారుదల ప్రాజెక్టులపై ఖర్చుపెట్టిందని చెప్పండి, అని ఆయన ప్రసంగించారు.

అయితే దీనివల్ల లాభం పొందలేకపోయాం. ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కాలువలు లేకపోవడం వల్ల, భూమి అభివృద్ధి కాకపోవడంవల్ల మనం పొందవలసిన ప్రయోజనం పొందలేకపోతున్నాము"

ఈ విషయాలు నాకు ఇప్పుడు పైళ్లద్వారా తెలుస్తున్నాయని ఏమైనా అదలాత వేరే కథ. దానిని వదలండి' అని ఆయన అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన మంత్రి శ్రీ మందలి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ, మత్స్య పారిశ్రామికుల దయనీయ జీవితాన్ని గురించి వివరించారు.

ప్రొద్దు సమయం ఎళ్లలోపుంటూ మంచి నీరు కావాలంటే బిందెకు రెండు రూపాయలు ఇచ్చి కొనుక్కోవలసి వస్తున్నదని, వాడువుండే ప్రాంతాల దరిదాపులలో ఒక ఓవర్ టాంక్‌ను నిర్మిస్తే ఈ ఇబ్బంది తొలగిపోతుందని ఆయన అన్నారు.

కేవలం వ్యవసాయంపైకాని, పరిశ్రమలపైకాని, లేక ఇతర రంగంపైకాని, అందరు ఆధారపడేందుకు వీలులేదని, అందువల్ల మత్స్య పరిశ్రమవంటి వాటికి ప్రాధాన్యతను ఇచ్చి అరిగంలో వున్న దుర్బల వర్గాలవారికి తగిన కనీస సౌకర్యాలు సమకూర్చి పై లక్షల మందికి ప్రయోజనం చేకూరగలదని మంత్రి శ్రీఎం.వి. కృష్ణారావు అన్నారు.

సహాయం చేయవలసిన విధానాల గురించి రెండు మూడు ఉదాహరణలను పేర్కొంటూ యాంత్రిక నౌకలు వున్నచోట మెకానిక్ కూడా వుండాలని తెలుపుతే ఎదో ఒక సీపూడి చిన్నలోపం నౌకలో ఏర్పడితే అది బాగు అయ్యేవరకు బదాలు నెలలు మూలపడేసి వుంచవలసి వస్తుంది అని ఆయన అన్నారు.

అలాగే తుపాను వచ్చినప్పుడు అప్రాంతంలో వుండే జాలర్లు తీవ్రమైన నష్టానికి గురియై తలదాచుకునేందుకు చోటు లేకుండా ఇబ్బంది పడుతున్నారని, ఏ పేదలోనైనాకాని కొన్ని పక్కాఇళ్ళు కట్టి వారి పరిస్థితి ఎర్పడినప్పుడు వాటిలో కొందర్లు తలదాచుకోగలరని శ్రీ కృష్ణారావు అన్నారు.

తమ ప్రాంతంనుంచి దరిదాపునవున్న గ్రామాలకు కనీసం నడకకు వీలైనదారులైనా నిర్మించడం ఎంతో అవసరమని కూడా ఆయన అన్నారు.

తొలుత మత్స్య పరిశ్రమ శాఖ కార్యదర్శి శ్రీ ప్రతాపరెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు.



సిమ్లాలోని "రిట్రీట్" భవనంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పాకిస్తాన్ పత్రికా విలేకరులతో ఇష్టాగోష్ఠి జరుపుతున్న దృశ్యం

"నాటక కళను ప్రజలే పోషించాలి"

రంగస్థల నటుల సదస్సును ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 3— నాటక కళను ప్రజలే పోషించాలని, ఇతర కళలు పోటీ పున్న రంగస్థల కళలలో రక్తి వున్నవారు వాటికి ఉజ్జ్వల భవిష్యత్తు వుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు సాయంత్రం ఇక్కడ జరిగిన 20 వ అఖిల భారత నాటకరంగస్థల నటుల సదస్సును ప్రారంభిస్తూ అన్నారు. భారతీయ నాట్యసంఘం ఆధ్వర్యాన ఎర్పాటైన ఈ సదస్సుకు భారతీయ నాట్యసంఘం అధ్యక్షుడు శ్రీ ఇక్బాల్ మహ్మద్‌ఖాన్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా కమలాదేవి చట్టోపాధ్యాయ అవార్డుకు ప్రసిద్ధ నాటక రచయిత శ్రీ గిరీష్ కర్నాడ్‌కు ముఖ్యమంత్రి అందజేశారు.

ఆహ్వానసంఘం అధ్యక్షుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ జక్కం శ్రీరామమూర్తి సభికులకు స్వాగతం చెప్పారు.

భారతీయ నాట్యసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ వి. ఆర్. కృష్ణ విశేషక తదితరులు, ధ్వన్యనుకరణ ప్రవీణులు శ్రీ వేరెళ్ళ వేణుమాధవ్‌ను శాసనమండలి సభ్యులుగా రాష్ట్ర గవర్నర్ నియమించినందుకు కళాకారుల తరపున అభినందనలు తెలుపుతూ ముఖ్యమంత్రి ఆయనను పూలమాలతో సత్కరించారు.

మద్రాసులోని కూచిపూడి నాట్య అకాడమీవారు పారిజాతాపహరణం నృత్యనాటికను ప్రదర్శించారు.

సదస్సులో పాల్గొనడానికి దేశం నలుమూలలనుంచి సుమారు వందమంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం లెక్కలను పరిశీలించి గ్రాంట్లు విడుదల చేయాలని కోరుతూ సుమారు 31 నాటక సంఘాల తరపున ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం అంద చేయడం జరిగింది.

సర్దార్ థ్యాడీలు ధరించి శ్రీ ఏకా సత్యనారాయణ, శ్రీ కామేశ్వరరావు నాయకత్వాన రవీంద్ర భారతి వెలువల నిరసన ప్రదర్శనలు చేశారు.

నాట్యసంఘం కార్యవర్గాన్ని వెంటనే తొలగించాలని వారు నినాదాలు చేశారు.

నిరసన ప్రదర్శన ప్రశాంతంగా కొనసాగింది.

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం తీరుతెన్నులను విమర్శిస్తూ కరపత్రాలు పంచిపెట్టడం జరిగింది.

కౌన్సిల్‌లో ఛలోక్తులు

హైదరాబాద్, జులై 3— శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు: మంత్రుల ప్రశ్నలకు మా కెట్టి సమాధానం చెబుతున్నారో, ప్రశ్నలు వేసేవారు కూడ, మన రాష్ట్ర ప్రభుత్వానికి అలాంటి సమాధానాలే చెబుతున్నారు.

గొంతులున్నవి: చిన్న ఇంజనీర్లు, పెద్ద ఇంజనీర్లు తడువుకున్న తడువులకు తేడా ఎంతుంటుందండీ?

శ్రీ లక్ష్మన్న: కంట్రాక్టర్ పేరు చెప్పండి, స్తోత్రం చేసుకోవడానికి వచ్చి వస్తుంది.

శ్రీ లక్ష్మన్న: మటిలో ఏడు లక్షలు పోతాయి, రాళ్ళలో ఎంతపోతాయండీ?

శ్రీ లక్ష్మన్న: మంత్రి విదారణకు సహకారానికి ఒక కమిటీని వేస్తారా?

శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి: కిరోసిన్ కొరతవల్ల మా కుటుంబమంతా హోటల్‌లో తిండితింటున్నాం.

శ్రీ లక్ష్మన్న: అద్దాన్ని అలాగ చూపాలని ఒక ప్రణాళికాబద్ధంగా చెప్పడమే బద్దెట్టు.

శ్రీ లక్ష్మన్న: ఇది గరీబీ హటావో? పేదరికం బడాటి.

అసెంబ్లీలో ఛలోక్తులు

ముఖ్యమంత్రి:- ఓంకార్‌గారు ఇంత అనుమానం పడకి అని అనుకోలేదు.

ముఖ్యమంత్రి - నమ్మితే నేకదా ప్రవచనం నడుస్తుంది.

జాతీయ విశ్వవిద్యాలయం

కేంద్రానికి తెలంగాణా సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 3— దేశానికి కేంద్ర స్థానంలో వున్న హైదరాబాదులో విశ్వభారతి పద్ధతిలో జాతీయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్ప వలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ సంఘం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రాంతీయ సంఘం ఉపాధ్యక్షుడు సయ్యద్ రహ్మాదీ అలీ తమ తీర్మానం ప్రతిని నేడు అసెంబ్లీకి అంద జేశారు

ఈ విషయం బి. పి. నేడు వెల్లడించింది.

కొత్తగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులు

ప్రమాణస్వీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 3— రాష్ట్ర శాసన మండలికి గవర్నరు నామినేట్ చేసిన సభ్యులలో శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య మినహా మిగతా సభ్యులు నేడు ప్రమాణస్వీకారం చేశారు.

శ్రీమతి కొండా పార్వతీదేవి, శ్రీయుతులు వానమామలై వరదాచార్యుల, నేరెళ్ళ వేణుమాధవ్‌లు ప్రమాణస్వీకారం చేశారు.

నాలిక సంస్థలనుంచి ఎన్నికైన కాంగ్రెసు సభ్యులు శ్రీయుతులు ఎస్. బి. జన్నారెడ్డి, శేషయనరెడ్డి కూడా ప్రమాణస్వీకారం చేశారు.

చిత్తూరుజిల్లా నుంచి శాసనమండలికి ఎన్నికైన శ్రీ పి. గురవారెడ్డి, గత శనివారం పాయింత్రం శాసనసభ్యులకు అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేసినట్టు ఉపాధ్యక్షులు శ్రీ సయ్యద్ ముకనీరషా ప్రకటించారు.

వచ్చే సెప్టెంబర్‌లో మరొక ఇండో-పాక్ శిఖరాగ్ర సభ

న్యూఢిల్లీ, జులై 3— ప్రధాని ఇందిరా గాంధి, ప్రెసిడెంట్ భుట్టో వచ్చే సెప్టెంబరులో మరొక శిఖరాగ్ర సమావేశం జరపవచ్చు.

ఈ విషయం బి. బి. సి. నేడు వెల్లడించింది.

వరంగల్లులో కాకతీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు

శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 3—

వరంగల్లులోని పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందిన పిదప, కాకతీయ విశ్వవిద్యాలయం పేరుతో అక్కడ ఒక కొత్త విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం కష్టంకాదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు శాసనసభలో చెప్పారు

శ్రీ ఎం. ఓంకారి. ప్రతిపాదించిన ఒక సావధాన తీర్మానానికి జవాబుచెబుతూ ముఖ్యమంత్రి వరంగల్లులో ఒక కొత్త విశ్వవిద్యాలయం ఎర్పాటు విషయం పందిహోలన కావుంటానవసరంలేదని పేర్కొన్నారు.

"అయితే విశ్వవిద్యాలయం ఎర్పాటుకు యూనివర్సిటీ గ్రాంటకమిషన్ అంగీకరించవలసివుంటుంది, అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం కనుగొనవలసివుంటుంది, అయితే ఈలోగా అక్కడవున్న పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాన్ని పూర్తిగా అభివృద్ధి చేయడం జరగాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ సి. సన్యాసిరావు ప్రతిపాదించిన మరో సావధాన తీర్మానానికి జవాబుచెబుతూ శ్రీ పి. వి. నరసింహారావు, రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో పట్టణాభివృద్ధి సమీపంలో 700 గ్రామాలను టౌన్‌షిప్‌లను స్వాధీనం చేసుకున్నారని, అయితే వీరిలో చాలామందికి పునరావాసం కల్పించలేదని అదికూడా త్వరలోనే పూర్తి అవుతుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

శ్రీ ఎం. ఓంకార్ ప్రతిపాదించిన ఒక సావధాన తీర్మానానికి కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య సమాధానం చెబుతూ, వరంగల్‌లోని ఆకాంక్షా మిల్లులో కార్మికసంఘాల మధ్యవున్న అంతర్గత విభేదాలను వివరించారు.

ఈ విషయం ప్రస్తుతం ముగ్గురు పెటిస్ట్రేట్ ఎదుటవున్నవి. కోర్టు తమ తీర్పు ఇచ్చేంతవరకు ప్రభుత్వం ఈ విషయంలో ఎమీ చేయలేదని శ్రీ అంజయ్య చెప్పారు.

దుర్భిక్ష నివారణ నిధుల దుబారా

అసెంబ్లీలో శ్రీ కోటయ్య విమర్శ

హైదరాబాద్, జులై 3— కరువు సమయంలో కేటాయించిన సొమ్ములో అధికభాగం కరువు నివారణకు, దండలకు చక్కని అర్చనలు తున్నదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ జి. కోటయ్య నేడు శాసనసభలో వ్యాఖ్యానించారు.

రెవిన్యూ పద్దులపై చర్చలో ప్రసంగిస్తూ ఒక కార్యక్రమం మొదలు పెట్టేటప్పుడు పునరాదాయానికి, దాని వేసేందుకు నిధిని చక్కనికు దారి చిక్కు ఇస్తు అవుతున్నదని శ్రీ కోటయ్య అన్నారు.

బెనజీర్‌కు చీరల బహూకరణ

సిమ్లా, జులై 3— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పాకిస్తాన్ ప్రెసిడెంట్ జెడ్. ఎ. భుట్టో కుమార్తె బెనజీర్‌కు రెండు చీరలు బహూకరించారు.

బెనజీర్‌కి పెండ్లివయసు వున్న వర్ష అని బ్రాకెట్ కూడా బహుమతిగా ఇచ్చారు.

హిమాచల్ ప్రదేశ్ సమాచార శాఖ డైరెక్టర్ సిమ్లాలో తీసిన ఆమె ఫొటోలు అల్బంను బెనజీర్‌కు అందజేశారు.

ఉపఖండం చరిత్రలో ముఖ్యమైన విజయం

ఇండో-పాక్ ఒప్పందంపై బి.బి.సి. వ్యాఖ్య

న్యూఢిల్లీ, జులై 3—

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఒప్పందం కుదరడం, ఉపఖండం చరిత్రలో అత్యంత ప్రధానమైన విజయం అని బి. బి. సి. వ్యాఖ్యానించింది.

ఈ ఒప్పందం మిక్కిలి విస్మయకరమైన రీతి జరిగిందని విమానాలు తమ విధులను ఉదహరిస్తూ రేడియో పేర్కొన్నది.

శ్రీమతి గాంధి, పాక్ ప్రెసిడెంట్ భుట్టోలు వ్యక్తిగతమైన సామరస్యం సాధించడం మరింత ప్రధానమైన అంశమని బి. బి. సి. వివరించింది

"అద్భుతమైన నాంది"

శిఖరాగ్రసభ ఒప్పందంపై వివిధ నాయకుల హర్షం

బొంబాయి, జులై 3— భారత, పాకిస్తాన్ శిఖరాగ్రసభ ఒప్పందాన్ని "అద్భుతమైన నాంది"గా స్వాతంత్ర్యపార్టీ కార్యదర్శి శ్రీ మధుమేహతా వర్ణించారు.

పరస్పర విశ్వాసంతో పని చేయడం మిత్రభావముం సహాయంతో యుద్ధానికి దిగడం అన్న రెండు అంశాలలో మొదటి దానికి ప్రాధాన్యమిస్తామని ఆయన సంతృప్తి వ్యక్తపరిచారు.

చివరకి వివేకమే గెలిచింది, అని ఆయన వ్యాఖ్యానించారు.

శ్రీ దండావతే హర్షం

సిమ్లా ఒప్పందంవల్ల పోషకుల్ పార్టీ నాయకుడు శ్రీ దండావతే హర్షం వెలిబుచ్చారు.

అయితే బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించే వరకు శాశ్వత సంస్కారం వాస్తవం కాదని ఆయన పేర్కొన్నారు.

ఉపఖండంలో శాశ్వత శాంతి సాధించడానికి ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ కలిసి సమష్టి కృషిజరపాలని ఆయన అన్నారు.

శ్రీ జైల్‌సింగ్

శిఖరాగ్ర సభ జయప్రదంగా ముగిసిందని పరిహారు రాష్ట్రం వారాలు ముఖ్యమంత్రి శ్రీ గ్యాని జైల్‌సింగ్ వ్యాఖ్యానించారు

ఉభయ ప్రభుత్వాలు హేతుబద్ధమైన ధోరణితో ప్రధానసమస్యలు కొన్ని కొంత వరకయినా పరిష్కారం అయినవని ఆయన అన్నారు.

నేడు జరిగినదాని ముందు ముందు ఉభయదేశాలమధ్య అన్ని సమస్యల పరిష్కారానికి దారితీయగలదని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

శ్రీ ఎస్. ఎమ్. జోషి

ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య ఈ ఒప్పందం నూతన అధ్యాయాలను తెలుపుతుందని సోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఎమ్. జోషి వ్యాఖ్యానించారు.

ఉపఖండంలో శాశ్వత శాంతికిదారి తెయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఉభయ నాయకులు ముఖాముఖి చర్చలు జరపడమే ఒక విజయమని ఆయన అన్నారు.

మీర్జా అఫ్‌జల్ బేగ్

శ్రీమతి ఇందిరా గాంధి, భుట్టోల మధ్య జరిగిన శాంతి ఒప్పందంపట్ల ప్రెసిడెంట్ నాయకుడు మీర్జా అఫ్‌జల్ బేగ్ హర్షం ప్రకటించారు.

"ఇండియా పాకిస్తాన్ వివాదం యుద్ధం ద్వారాకాక చర్చలద్వారా పరిష్కారం కావాలన్న నిర్ణయంపట్ల నేను హర్షం వెలిబుచ్చుతున్నాను" అని ఆయన అన్నారు.

ఉభయవర్గాల వైఖరిలో వచ్చిన మార్పు హర్షణీయమని ఆయన అన్నారు.

ఎస్. ఎమ్. బెనర్జి

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య వున్న క్లిష్ట సమస్యల పరిష్కారానికి ఇది నాంది అని ప్రొగ్రెసివ్ పార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎమ్. బెనర్జి చెప్పారు.

దీనివల్ల ముందు ముందు చర్చలకు అవకాశం ఏర్పడగలదని ఆయన అన్నారు.

శ్రీ కరుణానిధి

సిమ్లా ఒప్పందం గురించి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి "సంతోషకరమైన వార్తగా వ్యాఖ్యానించారు.

ఈ ఒప్పందం ఆసియా ప్రజల వైఖరిలో మార్పు తెస్తుందని గవర్నరు శ్రీ కె. కె. షా అన్నారు

ఇరువురిమధ్య ఆధారపడకుండా స్వయంగా ముఖాముఖి చర్చలద్వారా సమస్యలను పరిష్కరించుకోవటమే అంగీకరించడం శుభపరిణామం అయిన అన్నారు.

ఫార్వర్డ్‌బ్లాక్ నాయకుడు

అఖిలభారత ఫార్వర్డ్‌బ్లాక్ అధ్యక్షుడు సూర్యనారాయణ్ శ్రీమతి గాంధిని, భుట్టోను అభినందించారు.

ఒప్పందం అమలుజరిపే తీరును బట్టి ఉభయ దేశాల భవిష్యత్తు ఆధారపడి వుంటుందని ఆయన అన్నారు.

ఈ ఒప్పందం ఉభయ దేశాల మధ్య సర్వంగీకారానికి నాంది కాగలదని ఆంగ్లో ఇండియన్ నాయకుడు ఫ్రాంక్ ఆంథోని అన్నారు.

ఉభయ దేశాలమధ్య ఉద్రిక్తత వదలింపుకు ఇది తోడ్పడగలదని మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ. బాలసుబ్రహ్మణ్యం అన్నారు.

ఐ. ఎన్. టి. యు. సి. కార్యదర్శి శ్రీ జి. రామానుజం ఒప్పందంవల్ల హర్షం వెలిబుచ్చారు.

షేక్ అబ్దుల్లా హర్షం

శ్రీనగర్, జులై 3— సిమ్లాలో మంచి ప్రారంభం జరిగినట్లు షేక్ అబ్దుల్లా శిఖరాగ్ర సమావేశం ఒప్పందంపై వ్యాఖ్యానిస్తున్నారు

అయితే "ఇంకా ఎంత దూరం పయనించవలసివుందో" ఆయన అన్నారు.

ఒప్పందంలో కొన్ని మంచి అంశాలున్నాయని, అయితే ప్రధాన సమస్యలను ఉభయ పక్షాలు పరిష్కరించలేదని అన్నారు.

కొన్ని నిర్ణయాలు చేయడానికి ప్రధాని ఇందిరా గాంధి, ప్రెసిడెంట్ భుట్టో చొరవకాడవుంటవచ్చునని. అయితే క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనే శక్తి ఉపఖండం ప్రదర్శించగలదనే ఆశాభావాన్ని షేక్ అబ్దుల్లా వ్యక్తపరచారు.

దక్షిణ భారత చలన చిత్ర వాణిజ్య మండలి అధ్యక్షులు

శ్రీ బి. నాగిరెడ్డి ఎన్నిక

మద్రాసు, జులై 3— దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్య మండలికి 1972-73 సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ బి. నాగిరెడ్డి ఎన్నికయ్యారు. శ్రీ రెడ్డి శ్రీ ఎ. ఎల్. శ్రీనివాస్ స్థానంలో ఎన్నికయ్యారు.

నిన్న జరిగిన వార్షిక సాధారణ సమావేశంలో ఈ క్రింది వారు కూడా నూతన కార్యవర్గానికి ఎన్నికయ్యారు.

శ్రీ సుందర్ లాల్‌నహతా, శ్రీ రంగస్వామి ఉపాధ్యక్షులు, శ్రీ డి. వి. ఎస్. రాజు, శ్రీ వి. ఎస్. రామానుజం కార్యదర్శులు.

"సభా కార్యక్రమాల నిర్వహణలో అందరూ బాధ్యత వహించాలి"

అసెంబ్లీలో డిప్యూటి స్పీకర్ శ్రీ జగన్నాథరావు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 3— శాసనసభ కార్యకలాపాలకు సంబంధించినంతవరకు మంత్రులు, శాసనసభ్యులు అందరూ సమానులేనని, అందరు సమానబాధ్యత వహించవలసివుందని ఉపసభాపతి శ్రీ జగన్నాథరావు నేడు అభిప్రాయం వెలిబుచ్చారు.

కొన్ని సమస్యలు చర్చ జరుగుతుండగా సభలో కోరం లేనప్పుడు మనకున్న 19 మంది మంత్రులు ప్రత్యేకంగా సభలో కూర్చున్న కోరం వుండదని శ్రీ పి. వి. కె. రావు వ్యాఖ్యానించారు

అధ్యక్షస్థానంలో వున్న ఉపాధ్యక్షులు శ్రీ జగన్నాథరావు ఈ వ్యాఖ్యకు జవాబు చెబుతూ, "మీకు లేకు కూడా సభలో వుండవలసిన బాధ్యత వున్నదని మరిచకండి" అని రావుకు చెప్పారు

రావు సమ మంత్రితో సమానమంటారా?

శ్రీ జగన్నాథరావు: సభా కార్యక్రమాలకు సంబంధించిన బాధ్యతను నిర్వహించడంలో అందరూ సమానులే,

నేడే ఆస్పత్రి నుంచి శ్రీ ధార్ విడుదల

సిమ్లా జులై 3— పరిశ్రమల శాఖలో పరిశ్రమల నిర్వాహక సంఘం చైర్మన్ శ్రీ డి. పి. ధార్ నేడు ఆస్పత్రినుంచి విడుదల చేసారని ప్రధాని వర్సనల్ డాక్టర్ శ్రీ కె. పి. మాథుర్ చెప్పారు.

శ్రీ ధార్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో సిమ్లా బయలుదేరుతారు.

కౌన్సల్ జనరల్ పామర్‌చే హెచ్. ఎమ్. టి. సందర్శన

హైదరాబాద్, జులై 3— మద్రాసులోని అమెరికన్ కౌన్సిల్ జనరల్ పామర్; కౌన్సిల్ గిల్మ్ మొన్న ఇక్కడ హెచ్. ఎమ్. టి. ఫ్యాక్టరీ సందర్శించారు.

రాష్ట్రప్రకాశికకు హెచ్చుగా వనరులకు అవకాశాలు

కౌన్సిల్‌లో బడ్జెట్ చర్చకు జవాబు చెబుతూ ఆర్థిక మంత్రి వెల్లడి

హైదరాబాద్, జులై 3—

ప్రణాళికా సంఘంలో ఒకరిని అరవ ఆర్థిక సంఘంలో సభ్యునిగా నియమించడంవల్ల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల ఆర్థిక అవసరాలు గమనించడానికి ఏర్పాటుచేసే ఉమ్మడి నిధుల విషయంలో రాష్ట్ర-కేంద్ర ప్రణాళికా వనరులను సమన్వయం చేయడానికి అవకాశం కలిగిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు నేడు పేర్కొన్నారు.

శాసనమండలిలో బడ్జెట్‌పై జరుగుతున్న చర్చకు రాష్ట్ర ఆర్థికమంత్రి సమాధానంచెబుతూ సెంట్రల్ పూల్ (కేంద్ర ప్రభుత్వ ఉమ్మడి నిధులు) విస్తృతపరచే అవకాశంకూడా వున్నట్టు ఆయన తెలియచేశారు.

కేంద్రంనుంచి తెచ్చిన బుణాలకు వడ్డీలను ఏ విధంగా చెల్లించాలి అన్న అంశంలో రాష్ట్రం ఆలంబించవలసిన విధానంకు ఉన్నతస్థాయిలో ఆలోచనలు జరుగుతున్నాయని అన్నారు.

ఈ అంశంలో మనకు వున్న మార్గాలను, విధానాలను, ఆలోచనలను ఆలంబించడం జరుగుతుందని ఆర్థిక మంత్రి చెప్పారు.

మన ఆర్థిక భారాన్ని తగ్గించుకునేవిధంగా ఇవి కొనసాగుతాయని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను నిర్లక్ష్యం చేస్తూ ఉమ్మడి నిధులనుండి మన ఆర్థిక సహాయం ఏ విధంగా మనకు రావాలన్నది, చూడాలని మంత్రి శ్రీ భగవంతరావు పేర్కొన్నారు.

బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఆయన సమాధానం చెప్పిన తరువాత ఉపాధ్యాయులకు సంబంధించిన అంశాలకు ఆర్థిక మంత్రి చెప్పిన సమాధానాలు సంతృప్తికలిగించలేదని పేర్కొంటూ శ్రీయుతులు ఎస్. టి. పి. వి, కూర్మాచార్యులు నాయకత్వంలో కె. కోటేశ్వరరావు, పి. భుజంగరావు సభనుండి వాకౌట్ చేశారు.

వాణిజ్యపన్నులు, ఎక్సైజ్ పన్నులు వసూలుచేయడానికి సంబంధించిన అంశాలను చర్చించుటకు మంత్రివర్గం ఉపసంఘం ఒకటి ఏర్పాటు చేయబడినట్లు ఆర్థికమంత్రి శ్రీ భగవంతరావు తెలిపారు.

తన బడ్జెట్ ప్రతిపాదనలు ఉద్యోగి పెంచేవిధంగా నిరుద్యోగవమస్య తగ్గించే విధంగా రూపొందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

మన రాష్ట్రంలో నిరుద్యోగ నిర్మూలనకు కేంద్రం ప్రత్యేక సహకారంతో ఈ సంవత్సరం 2.13 కోటు గ్రాంటుగా ఇస్తామన్నారు, అంటే మొత్తాన్ని రాష్ట్రం కలిసి ఈ సహకారాన్ని రూపొందించవలసి ఉంటుందని ఆర్థిక మంత్రి చెప్పారు.

చైనా పట్టణంలో సిరిమావోకి విందు

టోక్యో, జులై 4— తూర్పు చైనా పట్టణమైన లూటాలో శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారినాయకే గౌరవార్థం విందు ఏర్పాటుచేశారు.

విందు స్నేహవాతావరణంలో జరిగినట్టు సవచైనా వార్తాసంస్థ వెల్లడించింది.

దుర్భిక్ష నివారణ నిధుల దుబారా

అసెంబ్లీలో శ్రీ కోటయ్య విమర్శ

హైదరాబాద్, జులై 3— కరువు సమయంలో కేటాయించిన సొమ్ములో అధికభాగం కరువు నివారణకు, దండలకు చక్కని అర్చనలు తున్నదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ జి. కోటయ్య నేడు శాసనసభలో వ్యాఖ్యానించారు.

రెవిన్యూ పద్దులపై చర్చలో ప్రసంగిస్తూ ఒక కార్యక్రమం మొదలు పెట్టేటప్పుడు పునరాదాయానికి, దానిని వేసేందుకు నిధిని చక్కనికు దారి చిక్కు ఇస్తు అవుతున్నదని శ్రీ కోటయ్య అన్నారు.

బెనజీర్‌కు చీరల బహూకరణ

సిమ్లా, జులై 3— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పాకిస్తాన్ ప్రెసిడెంట్ జెడ్. ఎ. భుట్టో కుమార్తె బెనజీర్‌కు రెండు చీరలు బహూకరించారు.

బెనజీర్‌కి పెండ్లివయసు వున్న వర్ష అని బ్రాకెట్ కూడా బహుమతిగా ఇచ్చారు.

హిమాచల్ ప్రదేశ్ సమాచార శాఖ డైరెక్టర్ సిమ్లాలో తీసిన ఆమె ఫొటోలు అల్బంను బెనజీర్‌కు అందజేశారు.

వివాదాల పరిష్కారంలో బలప్రయోగానికి స్వస్తి

సిమ్లా శిఖరాగ్ర సమావేశంలో ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఒప్పందం

సిమ్లా, జులై 2—

రెండు దేశాలకు సంబంధించిన సమస్యలను ద్వైపాక్షిక చర్చలద్వారా పరిష్కరించుకొనాలని, మూడవ పక్షం జోక్యాన్ని కోరరాదని నేడిక్కడ ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన శాంతి ఒప్పందంలో పేర్కొన్నారు.

ఉభయ దేశాలమధ్య వివాదాల పరిష్కారానికి, బలప్రయోగానికి స్వస్తిచెప్పాలని రెండు దేశాలు అంగీకరించాయి.

పాకిస్తాన్‌తో అపరిష్కృత సమస్య లన్నింటిని పరిష్కరించుకొనడానికి అనువైన వాతావరణం సృష్టించడానికి ఈ రెండు సూత్రాలు ముఖ్యమైనవని ఇండియా పట్టుబడుతూ వస్తున్నది.

తాము నేటి రాత్రి సంతకాలు చేసిన ఒప్పందం ఇండియా, పాకిస్తాన్‌లమధ్య సంబంధాలలో "నూతన అధ్యాయానికి" నాంది అని ప్రధాని ఇందిరాగాంధి, ప్రెసిడెంట్ భుట్టో అన్నారు. ఒప్పందంవల్ల ఉభయదేశాల నాయకులు సంతృప్తిని వ్యక్తపరిచారు.

ఈ ఒప్పందంపై ప్రధాని ఇందిరాగాంధి ప్రెసిడెంట్ భుట్టోలు నేటి రాత్రి సంతకాలు చేశారు.

ఉన్న బంగళాలో సుందర శాంతి పాదన లక్ష్యంతో ఈ ఒప్పందం అతి ముఖ్యమైనదిగా రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రధాని ఇందిరా గాంధి గౌరవార్థం పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో నేటి రాత్రి యిచ్చిన విందు తరువాత ఉభయదేశాల నాయకులు సమావేశమయ్యారు.

ఈ విందు దాదాపు రెండు గంటలపేపు జరిగింది.

విందు ముగియగానే ఉభయదేశాల నాయకులు 15 నిముషాలపేపు సమావేశమయ్యారు. ఈ సమావేశంలోనే ఒప్పందం కుదిరింది.

ఒప్పందం కుదిరిన తరువాత ఉభయ దేశాల నాయకులు తమతమ సంహారాదులను వివరించారు.

తరువాత ప్రధాని ఇందిరాగాంధి కేంద్ర మంత్రివర్గం, రాజకీయ వ్యవహారాల ఉప సంఘం సభ్యులైన శ్రీయుతులు జై. పి. నారాయణ్, వక్రుద్దీన్ అలీ అహ్మద్, జగ్‌జీవన్ రామ్, స్వర్ణ సింగ్‌లతో సంప్రతించారు.

వారు కూడా ఈ విందుకు హాజరయ్యారు.

అప్పుడు ప్రధాని ఇందిరాగాంధి ఈ ఒప్పందంపై సంతకం చేయడానికి అంగీకరించారు.

ప్రెసిడెంట్ భుట్టో బస చేస్తున్న హిమాచల్ భవన్‌లో రెండు దేశాల నాయకులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఒప్పందంపై నేటి రాత్రి 12.40 నిముషాలకు సంతకాలు జరిగాయి.

కాశ్మీర్ సమస్యతో సహా అన్ని వివాదాలకు, బలప్రయోగానికి స్వస్తిచెప్పి, సంప్రదింపులద్వారా పరిష్కరించుకొనాలని ఉభయ దేశాలు అంగీకరించాయి.

ఒప్పందంపై సంతకాలుచేసే సమయంలో కేంద్ర మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సభ్యులు శ్రీయుతులు జగ్‌జీవన్ రామ్, వక్రుద్దీన్ అలీ అహ్మద్, చవాన్ వున్నారు.

ఒప్పందం పై సంతకంచేసిన తరువాత ప్రెసిడెంట్ భుట్టో భారత విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణ సింగ్, రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సభ్యులతో సంప్రదించారు.

ఈ ఒప్పందాన్ని రెండు దేశాలు త్రువ పరచవలసి వుంటుంది.

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ వచ్చేనెల మధ్యభాగంలో సమావేశమయి ఈ ఒప్పందాన్ని ధృవపరచవచ్చు.

ఒప్పందంపై సంతకం చేసిన తరువాత ప్రెసిడెంట్ భుట్టో మంచూరియా పదవతో పత్రికలవారి బృందాలతో సంప్రదించారు.

ప్రధాని ఇందిరా గాంధి పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో నేటి సాయంత్రం రెండు సార్లు సమావేశమయ్యారు

ఏడూ సమావేశం వల్ల కనీసం కొంత మేరకైనా అభివృద్ధి వుండాలనే దృక్పథాన్ని ఉభయదేశాల నాయకులు కనపరుస్తున్నారు.

నిర్యుద్ధ సంధి

"నిర్యుద్ధ సంధి" అనే పదం మంచిది కాదని ప్రెసిడెంట్ భుట్టో పత్రికా గోష్ఠిలో అన్నారు.

పరస్పర పరస్పర ప్రకటన చేస్తున్నట్టు ప్రెసిడెంట్ భుట్టోను ప్రశ్నించగా, ఉపఖండమే పరస్పర విరుద్ధ శక్తుల నిలయమని అన్నారు. తానుకూడా ఈ ఉపఖండంలోనే జన్మించానని, అప్పుడప్పుడు గాలి మారుతూ వుంటుందని అన్నారు.

విడ్కోలు సమావేశం

ప్రెసిడెంట్ భుట్టో నేటి సాయంత్రం ప్రధాని ఇందిరా గాంధి నుంచి వీడ్కోలు తీసుకొన్నారు.

కాశ్మీర్ సమస్య

పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలతో కాశ్మీర్ సమస్య ముడిపడి వున్నదా? అకారణంవల్లనే దానికి యుద్ధరూపం నిలిపి వుంటడం జరుగుతుందా అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జె.ఎ. భుట్టో బదులు చెప్పారు.

తన దేశంలో పరిస్థితులు అస్తవ్యస్తంగానే వున్నాయని అక్కడ ఇప్పుడు ప్రజాస్వామ్య ప్రభుత్వం అధికారంలో వున్నదని ఆయన తెలిపారు.

కనీసం వచ్చే ఐదు సంవత్సరాల కాలంలోనైనా మీరు పాకిస్తాన్‌లోని ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వంతో అన్ని వ్యవహారాలు జరుపుకోవలసివస్తుందని శ్రీ భుట్టో చెప్పారు.

కాశ్మీర్ సమస్య గురించి ఆయన వ్యక్తపరిచిన ఈ సమస్యను బహిర్జాతీయకరణ నుంచి ఉపసంహరించుకోనే ఉద్దేశం పాకిస్తాన్‌కు లేదని, ఇది కాశ్మీర్ ప్రజల స్వయంనిర్ణయం హక్కుకు సంబంధించినదని అన్నారు.

యుద్ధ ఖైదీల విడుదలకు విజ్ఞప్తి

పాక్ యుద్ధ ఖైదీలను ఇండియా విడుదల చేయవలసిన అవసరాన్ని గురించి భుట్టో నొక్కి చెప్పారు. ఖైదీల విడుదల విషయమై ఎట్టి పక్షపాతం లేదని ఆయన బంగ్లాదేశ్ నాయకుడు షేక్ ముజిబ్‌కు విజ్ఞప్తి చేశారు. తప్పుచేసిన వ్యక్తులను శిక్షించడం ప్రకారం తామే శిక్షించడానికి తమ అధికారులకు వదిలిపెట్టాలని ఆయన అన్నారు.

అంతర్జాతీయ ట్రిబ్యునల్ విచారణ జరిపినప్పటికీ అది మరింత చిక్కులకు దారితీయగలదని ఆయన హెచ్చరించారు.

పాక్ సైనిక బడ్జెట్

కలిసిన యుద్ధం దృష్ట్యా పాకిస్తాన్ తన బడ్జెట్‌లో సైనిక వ్యయానికి పెద్దమొత్తాన్ని కేటాయించడాన్ని శ్రీ భుట్టో సమర్థిస్తూ, అది ఇండియా దురాక్రమణకు ఉద్దేశించింది కాదని అన్నారు. బంగ్లాదేశ్ ఎప్పుడు గుర్తిస్తారని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చేందుకు నిరాకరించారు.

ఇండియాతో పాకిస్తాన్ ఒప్పందానికి రాకుండా వుండడానికి కొన్ని అగ్రరాజ్యాల ఒత్తిడి కారణమన్న మాటను ఆయన తిరస్కరించారు. ప్రస్తుత శిఖరాగ్రసభ ఫలితాలను పాడుచేసేలేకపోయింది. మరిన్ని సమావేశాలు జరగాలని ఆయన అన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధి పాక్ పర్యటన కోసం ఎదురుచూస్తున్నట్టు భుట్టో తెలియజేశారు.

సంధానలు జరగకుండా పాకిస్తాన్ ఖైదులపై విచారణ జరపడం ఆయన అన్నారు. "మనకు అభిప్రాయభేదాలుండవచ్చు. అయితే మనం తిరిగి కలుసుకోవచ్చు" అయన అన్నారు.

ప్రస్తుత తర్కలవల్ల పరిశాంతి పాదించలేకపోయినప్పటికీ కీలకమైన సమస్యలను ముఖాముఖి చర్చించుకోవడమే ఒక అడుగు ముందుకు వేయడమని భుట్టో అన్నారు. ఇది ఇరుదేశాల మధ్య స్నేహానికి ప్రారంభం అని అన్నారు.

పత్రికా గోష్ఠిలో పాక్ రాజకీయ వ్యవహారాల మంత్రి గులామ్ ముస్తాఫా, వాయవ్య రాష్ట్రం గవర్నరు సికందర్ భక్త్ బరీర్ కూడా పాల్గొన్నారు.

ఏ ప్రత్యేకమైన సమస్యపై చర్చించారని అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వడం కష్టమని భుట్టో అన్నారు.

మేము కొంత అభివృద్ధి సాధించే అవకాశం వుంది. ఇంతకన్నా వివరాలు చెప్పలేనని ఆయన అన్నారు.

ఇండియా యుద్ధ విరమణ ఒప్పందాన్ని పాకిస్తాన్ ఆమోదిస్తుందా అన్న ప్రశ్నకు ఆయన ఆ పదం మంచిదికాదని అన్నారు.

శ్రీమతి గాంధితో తర్కలు జరగడాన విషయాలు లేక పరిష్కరించబడ్డాయా లేక ప్రత్యేక విషయాలు చర్చించారా అని విలేకరి ప్రశ్నించగా "రెండూ" చర్చించామని భుట్టో అన్నారు. కొన్ని సాధారణ సమస్యలు, మరికొన్ని ప్రత్యేక సమస్యలు అని అన్నారు

ప్రస్తుత చర్చలలో అభివృద్ధి లేనివిషయం మరిన్ని సమావేశాలు జరగాయి మీద భారిస్తున్నారా అన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, 'అవును', మేము తలుపులు మూసివేయలేదు. మేము ఇరుగుపొరుగున వున్న ఉపఖండంతో వున్నాం అని భుట్టో అన్నారు.

యుద్ధ ఖైదీలను ఎప్పుడు విడుదల చేయవచ్చని అడుగుతున్నారన్న ప్రశ్నకు వారు త్వరలోనే పాకిస్తాన్ చేరవలసివుంటుందని భుట్టో అన్నారు.

విడుదల చేయడమనేది వారికప్పగిన పద్ధతి అని ఆయన అన్నారు. ఈ విషయంలో ఇండియా జోక్యం కలుగుతుందని వేచుకొనవని ఆయన అన్నారు. ఇండియాలో ఖైదీలను వుంచుకోవడానికి ఇనాళ తక్కువేమీ లేదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ గుర్తింపుపై మౌనం

బంగ్లాదేశ్‌ను ఎప్పుడు గుర్తిస్తారని ప్రశ్నించగా, ఈ సమస్యను నేను తర్కించదలచలేదని ఆయన అన్నారు.

ఒక పక్షం విధించిన అసమానతగల ఒప్పందం నవిచేయదని మీరన్నారు. అంటే ఇండియా మీపై అసమానమైన ఒప్పందాన్ని రుద్దడానికి ప్రయత్నిస్తున్నదని అర్థమా అన్న ప్రశ్నకు సమాధానంగా, నేనలా అనలేదు ప్రతి దేశానికి ఏదో ఒక అవకాశాన్ని పొందే అర్హత వుంటుంది. అలా అవడం భావ్యంకాదేమోనని ఆయన అన్నారు.

చర్చలలో శ్రీమతి గాంధి పైచేయి గమనించారా అన్న ప్రశ్నకు భుట్టో సమాధానమిస్తూ అవి రోజువారీ సన్నివేశంగా వుండవని అనుకుంటున్నానన్నారు.

బంగ్లాదేశ్‌ను సైనిక కారణాల వల్ల పోగొట్టుకున్నారా? లేక రాజకీయ కారణాలవల్ల పోగొట్టుకున్నారా? రెండు కారణాలవల్ల అంటూ భుట్టో సమాధానం చెప్పారు.

పైచేయిలో మార్పులను పాటించగలిగితే ఇండియా, పాకిస్తాన్‌లు స్నేహితులుగా వుండవచ్చని ఆయన మరో ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

జమ్మూ-కాశ్మీర్‌లపై అంగీకారానికి రావడం వాస్తవం కానప్పుడు ఇతర సమస్యలపై అంగీకారం సాధ్యమా అని పాకిస్తాన్ విలేకరి ప్రశ్నించగా సమస్యను శాంతిక పద్ధతిపై అధ్యయనం చేయడంపై అధారపడి వుంటుందని భుట్టో సమాధానమిచ్చారు.

మీరు ఏ దైనా ఒప్పందానికి వస్తే, అది మీ దేశ జాతీయ అసెంబ్లీలో ఆమోదం పొందవచ్చని వుంటుందని ఆయన అన్నారు.

"మీరు రేపే ఎందుకు తిరిగివెళ్తున్నారు? మరికొన్ని రోజులు వుండకూడదా?" అని ఒక విలేకరి ప్రశ్నించగా, దానికి కారణం ఇండియాకు మరో ముఖ్యమైన వ్యక్తి వస్తున్నాడని భుట్టో అన్నారు

విలేకరి ఎవరాయన?

భుట్టో "అమెరికన్ అధ్యక్షుని ప్రత్యేక దూత జాన్ కావిలీ" ఈ సమాధానానికి విలేకరులందరు గొల్లున నవ్వారు.

రాజకీయంలో కష్టమైన ఒక కళ అని, అని ఎత్తిచిలదాను అర్థంచేసుకోలేదని భుట్టో అన్నారు.

ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడానికి ముందు ఆయన ఒక ప్రకటనచేస్తూ, ఏదేన్ని తర్వాత మేము శాంతి సాధనకోసం వచ్చాం అని అన్నారు.

శ్రీమతి గాంధితో జరిగిన తర్కలపై ఆయన వ్యాఖ్యానిస్తూ. అన్ని విషయాలు సరళంగా సాగాయని చెప్పారు, అయితే అక్కడక్కడ ఎగుడుదిగుడు లున్నాయని అన్నారు.

పాకిస్తాన్‌లో వున్న బెంగాలీలు బంగ్లాదేశ్ తిరిగివచ్చివేయాలని కుంటున్నారా అని పాక్ విలేకరి ప్రశ్నించగా, వారు పాకిస్తాన్ పౌరులని, తమ దేశంలోనే వుంటారని భుట్టో సమాధానమిచ్చారు.

సంప్రతింపులద్వారా వివాదాల పరిష్కారం

రాజకీయ యంత్రాంగం ఏర్పాటుకు భుట్టో సుముఖత

సిమ్లా, జులై 2— సంప్రతింపులద్వారా వివాదాల పరిష్కారానికి యు.ఎన్. చార్టర్ సమానాలో రాజకీయ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన ఏ ప్రతిపాదనైనా నేతతో ఎంతో ఆమోదిస్తానని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జె.ఎ. భుట్టో వివాదాల పరిష్కారానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటుచేసే విషయం గురించి ఒక పత్రికా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు చెప్పిన సమాధానంలో పేర్కొన్నారు.

45 నిముషాలపాటు కొనసాగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ భుట్టో మాట్లాడుతూ, భారత-పాకిస్తాన్ దేశాల ప్రజలు ఒకరినొకరు అర్థంచేసుకొని సన్నిహితం కావలసిన అవసరం వున్నదని అన్నారు. పాకిస్తాన్ ప్రజలతో సన్నిహిత మైత్రీ సంబంధాలు పెంపొందించుకోవాలని ఆయన భారతదేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మీరు, 'అవును', మేము తలుపులు మూసివేయలేదు. మేము ఇరుగుపొరుగున ఉపఖండంతోనున్నాం అని భుట్టో అన్నారు.

యుద్ధ ఖైదీలను ఎప్పుడు విడుదల చేయవచ్చని అడుగుతున్నారన్న ప్రశ్నకు వారు త్వరలోనే పాకిస్తాన్ చేరవలసివుంటుందని భుట్టో అన్నారు.

విడుదల చేయడమనేది వారికప్పగిన పద్ధతి అని ఆయన అన్నారు. ఈ విషయంలో ఇండియా జోక్యం కలుగుతుందని వేచుకొనవని ఆయన అన్నారు. ఇండియాలో ఖైదీలను వుంచుకోవడానికి ఇనాళ తక్కువేమీ లేదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ గుర్తింపుపై మౌనం

బంగ్లాదేశ్‌ను ఎప్పుడు గుర్తిస్తారని ప్రశ్నించగా, ఈ సమస్యను నేను తర్కించదలచలేదని ఆయన అన్నారు.

ఒక పక్షం విధించిన అసమానతగల ఒప్పందం నవిచేయదని మీరన్నారు. అంటే ఇండియా మీపై అసమానమైన ఒప్పందాన్ని రుద్దడానికి ప్రయత్నిస్తున్నదని అర్థమా అన్న ప్రశ్నకు సమాధానంగా, నేనలా అనలేదు ప్రతి దేశానికి ఏదో ఒక అవకాశాన్ని పొందే అర్హత వుంటుంది. అలా అవడం భావ్యంకాదేమోనని ఆయన అన్నారు.

చర్చలలో శ్రీమతి గాంధి పైచేయి గమనించారా? అన్న ప్రశ్నకు భుట్టో సమాధానమిస్తూ అవి రోజువారీ సన్నివేశంగా వుండవని అనుకుంటున్నానన్నారు.

బంగ్లాదేశ్‌ను సైనిక కారణాల వల్ల పోగొట్టుకున్నారా? లేక రాజకీయ కారణాలవల్ల పోగొట్టుకున్నారా? రెండు కారణాలవల్ల అంటూ భుట్టో సమాధానం చెప్పారు.

పైచేయిలో మార్పులను పాటించగలిగితే ఇండియా, పాకిస్తాన్‌లు స్నేహితులుగా వుండవచ్చని ఆయన మరో ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

జమ్మూ-కాశ్మీర్‌లపై అంగీకారానికి రావడం వాస్తవం కానప్పుడు ఇతర సమస్యలపై అంగీకారం సాధ్యమా అని పాకిస్తాన్ విలేకరి ప్రశ్నించగా సమస్యను శాంతిక పద్ధతిపై అధ్యయనం చేయడంపై అధారపడి వుంటుందని భుట్టో సమాధానమిచ్చారు.

మీరు ఏ దైనా ఒప్పందానికి వస్తే, అది మీ దేశ జాతీయ అసెంబ్లీలో ఆమోదం పొందవచ్చని వుంటుందని ఆయన అన్నారు.

"మీరు రేపే ఎందుకు తిరిగివెళ్తున్నారు? మరికొన్ని రోజులు వుండకూడదా?" అని ఒక విలేకరి ప్రశ్నించగా, దానికి కారణం ఇండియాకు మరో ముఖ్యమైన వ్యక్తి వస్తున్నాడని భుట్టో అన్నారు

విలేకరి ఎవరాయన?

భుట్టో "అమెరికన్ అధ్యక్షుని ప్రత్యేక దూత జాన్ కావిలీ" ఈ సమాధానానికి విలేకరులందరు గొల్లున నవ్వారు.

రాజకీయంలో కష్టమైన ఒక కళ అని, అని ఎత్తిచిలదాను అర్థంచేసుకోలేదని భుట్టో అన్నారు.

ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడానికి ముందు ఆయన ఒక ప్రకటనచేస్తూ, ఏదేన్ని తర్వాత మేము శాంతి సాధనకోసం వచ్చాం అని అన్నారు.

శ్రీమతి గాంధితో జరిగిన తర్కలపై ఆయన వ్యాఖ్యానిస్తూ. అన్ని విషయాలు సరళంగా సాగాయని చెప్పారు, అయితే అక్కడక్కడ ఎగుడుదిగుడు లున్నాయని అన్నారు.

పాకిస్తాన్‌లో వున్న బెంగాలీలు బంగ్లాదేశ్ తిరిగివచ్చివేయాలని కుంటున్నారా అని పాక్ విలేకరి ప్రశ్నించగా, వారు పాకిస్తాన్ పౌరులని, తమ దేశంలోనే వుంటారని భుట్టో సమాధానమిచ్చారు.

జయసూర్యా హోమియో కాలేజి ప్రభుత్వ స్వాధీనం

హైదరాబాద్ జులై 3— రాష్ట్ర ప్రభుత్వం మొన్న జయసూర్య హోమియో వైద్య కళాశాలను స్వాధీనం చేసుకొన్నది. కళాశాల కార్యదర్శి డాక్టరీ ఎస్ కృష్ణారావు ఈ విషయాన్ని తెలియచేస్తూ ఒక ప్రకటన చేశారు.

ఇటీవల "నెఫ్రా" నృత్య పోటీలలో కూచిపూడి రీతి నృత్య ప్రదర్శనకు ప్రత్యేక బహుమతిని పొందిన విజయపురి గౌతమ బాల విహార్ విద్యార్థిని కుమారి పి. సంధ్య. నాట్యాచార్య శ్రీ టి. జయసూర్యంగారిని కూడా ఫొటోలో చూడవచ్చు

విజయవాడలో జూనియర్ కళాశాలల ఆవశ్యకత

ప్రభుత్వమే నిర్వహించాలని పౌరసభలో తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జులై 2—

రాష్ట్ర విద్యా సంవత్సరం ప్రారంభమయిన దృష్ట్యా విజయవాడ పట్టణంలో ఇంటర్ మీడియెట్ తరగతుల సీటు రద్దీ అధికంగా వున్నందున రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రెండు జూనియర్ కళాశాలలను నిర్వహించాలని నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన పౌరసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

పౌర సమావేశం ఇక్కడ హోటల్ నటరాజ్‌లో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ గద్దె పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగింది.

అధ్యక్షుడు ప్రసంగిస్తూ పాతపేటలో మహాత్మా గాంధీజీ మునిసిపల్ హైస్కూలులో జూనియర్ కళాశాలను నెలకొల్పవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ మొన్నటిరోజున జరిగిన మునిసిపల్ సమావేశంలో తీర్మానించడం జరిగిందని అన్నారు. గవర్నరు పేటలోని పి. వి. ఆర్. హైస్కూలును కూడా కళాశాలగా మార్చుటకు తమ కభ్యంతరం లేదని అన్నారు.

శ్రీయుతులు ముక్కామల నాగభూషణం, లాయరు పాటిబండి సుందరరావు దాసరి నాగభూషణం, ఉప్పులూరి మల్లికార్జునశర్మ ప్రభృతులు సమాధాన పరుచగల అనేక అనాథగల విజయవాడలో విద్యార్థులకు జూనియర్ కళాశాలలు దానిన్న లేకపోవడం దురదృష్టకరమని వెంటనే ప్రభుత్వం కళాశాలను ప్రారంభించుటకు తగు చర్యలను గైకొనేటట్లు చూడాలని ప్రతిపాదిస్తూ విద్యాశాఖ మంత్రివద్దకు పంపడానికి తగు తర్కలు గైకొనాలని విజ్ఞప్తి చేశారు

ఈ దిగువ తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించి ఒక కమిటీని ఎన్నుకొన్నారు

తీర్మానాలు

కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమయిన దృష్ట్యా ఇంటర్మీడియెట్ తరగతులకు సీట్ల రద్దీ ఎక్కువగా వున్నదని, యు.ఆర్.ఆర్., సి.వి.ఆర్. ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియెట్ విద్యార్థులను చేర్చుకొనకపోవడం వల్ల విద్యార్థులు పడ ఇబ్బందులకు లోనవుతున్నారని తీర్మానంలో పేర్కొన్నారు.

పాతపేటలోని గాంధీజీ మునిసిపల్ హైస్కూలును జూనియర్ కళాశాలకు అప్పగించడానికి మునిసిపల్ సమావేశంలో నిర్ణయించినందున, అదిగాక గవర్నర్ పేటలోని పి. వి. ఆర్. హైస్కూలునుకూడా అవసరాన్నిబట్టి ప్రభుత్వానికి ఇవ్వడానికి అంగీకారాన్ని తెలిపినదృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పట్టణంలో రెండు కళాశాలను ప్రారంభించాలని ఏకగ్రీవంగా సమావేశం విజ్ఞప్తి చేసింది.

మునిసిపల్ హైస్కూళ్ళను జూనియర్ కళాశాలగా మార్చడంవల్ల ఆ హైస్కూళ్ళలో చదివిన తరగతుల విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఎర్పాట్లు చేయాలని కోరారు.

ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ మీడియెట్ కోర్సులను ఎత్తివేసే అభిప్రాయంవున్నందున అక్కడ ప్రభుత్వం పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను నిర్వహించి బాలబాలికలకు విద్యా సౌకర్యాలు చేకూర్చవలసినదిగా తీర్మానించారు.

ప్రభుత్వం క్రింది తరగతులకు పరీక్షలు రద్దుచేసి అందరినీ పై తరగతులకు ప్రమోటు చేయడంవల్ల పట్టణంలో వి అన్ని హైస్కూళ్ళలోను అదనపు సెక్షనులు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

జూనియర్ కళాశాలలను ప్రభుత్వంచే నెలకొల్పించేందుకు గాను విద్యా మంత్రి వద్దకు రాయబారం వెళ్లుటకు ఈ దిగువ కమిటీని నియమించారు:

కన్వీనర్, శ్రీ ముక్కామల నాగభూషణం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీ షేక్ ఎండుపాహెట్, శ్రీ వై. వి. రామారావు నాయుడు, "విశాలాంధ్ర" జనరల్ మేనేజర్ శ్రీ టి. వెంకటేశ్వరరావు, శ్రీ దాసరి నాగభూషణం, ప్లాట్‌మెంటు సభ్యులు శ్రీ కె.ఎల్.ఎన్. ప్రసాద్, శ్రీ కొత్త గడ్డ శ్రీనివాసరావు, కాపుసభ్యులు శ్రీ అవిన్ పాషా, డాక్టర్ దమ్మాలపాటి రామారావు ప్రభృతులు.

జూనియర్ కళాశాలల పరిపాలనపై తనిఖీ

జిల్లా విద్యాశాఖాధికారులను అప్పగిస్తూ ఉన్నత విద్యా డైరెక్టరు ఉత్తర్వులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 2— ఈ విద్యా సంవత్సరం అంటే 1972-73 నుంచి రాష్ట్రంలోని జూనియర్ కళాశాలలపై పరిపాలనకు సంబంధించిన తనిఖీ జిల్లా విద్యాశాఖాధికారులకు అప్పగిస్తూ ఉన్నత విద్యా డైరెక్టరు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలుస్తున్నది.

తనిఖీ రెండు విధాలుగా వుంటుంది. ఒకటి విద్యకు, రెండవది పరిపాలనకు సంబంధించి వుంటుంది. విద్యకు సంబంధించిన తనిఖీని ఇంటర్ మీడియెట్ బోర్డుకు అప్పగించారు.

ఈ ఎర్పాటుకు రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్స్ నుంచి ప్రోత్సాహం రాలేదు. విద్య, పరిపాలనా నిర్వహణం అదుపు ఒకేరకంగా వుండాలని వారు తమ విజ్ఞప్తి చేస్తున్నారు. నిజానికి సమస్యలు ఉన్నత విద్యా డైరెక్టరేట్ అధీనంలో ఉండాలని వారు కోరుతున్నారు.

జిల్లా విద్యాశాఖాధికారులు నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలలు ఉన్నత స్థాయిలో విద్యాప్రతికూల వాతావరణం కలిగివుండడానికి కారణంకూడా జిల్లా విద్యాశాఖాధికారులనని ప్రిన్సిపాల్స్ అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు.

అందుచేత జూనియర్ కాలేజీలలోని 8, 9, 10 తరగతులపై తనిఖీని పరిమితం చేయడమో లేక జూనియర్ కాలేజీల నుంచి హైస్కూలు తరగతులను విడదీయాలి.

ఇంటర్మీడియెట్ విద్యార్థులకు పెంచి, పరిపాలన నిర్వహణను మరింత సమర్థవంతం చేయడానికి ప్రభుత్వం ఉన్నత విద్యా డైరెక్టరేట్‌ను ఎర్పాటు చేసింది. 200 జూనియర్ కళాశాలల భవిష్యత్తు కొత్త పాట అధికారులకు అప్పగించడాన్ని అభిప్రాయాన్ని జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్స్ అభినందించిన వ్యక్తపరచింది.

ఇంటర్మీడియెట్ బోర్డు స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థగా ప్రకటిస్తూ, ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియెట్ విద్యాచట్టం 1971 అమలుకు డైరెక్టరేట్ ఉత్తర్వులు ఉల్లంఘిస్తున్నట్లు అభినందించిన అభిప్రాయం వ్యక్తపరచింది.

డిగ్రీ కాలేజీలను తనిఖీచేసే అధారిటీయే బోర్డుకు అనుబంధించిన జూనియర్ కళాశాలలు కూడా తనిఖీ చేయాలని అభినందించి విజ్ఞప్తి చేసింది.

జిల్లాలోని జూనియర్ కాలేజీలు నిన్నటి నుంచి ప్రారంభమయ్యాయి.

ఎస్. ఎస్. వి. పరిశాలు అవసరం కావడంమూలంగా ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం అర్హతవస్తుకోసం విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొనవలసివస్తున్నది.

బోర్డు కార్యాలయంలో కంప్యూటర్ వేసిన మార్కులను పునఃపరిశీలించుకోవడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రయత్నాలు చేస్తున్నారు.

త్వరలో మరొక శిఖరాగ్ర సభ

సిమ్లా జులై 2—

మరొక శిఖరాగ్ర సభ త్వరలో జరగగలదని తాను ఆశిస్తున్నానని పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో అన్నారు.

అయితే తాను, ప్రధాని ఇందిరాగాంధి తిరిగి సమావేశం ఎప్పుడు అయ్యేది అయిన చెప్పలేదు

రెండు దేశాల మధ్య శాంతి, స్నేహం పెంపొందించే ఒప్పందంగా నేటి ఒప్పందాన్ని అభివర్ణిస్తున్నారు.

రాష్ట్ర శాసనమండలికి శ్రీమతి కొండా పార్వతీదేవి నామినేషన్

నాగార్జునసాగర్ ఆయకట్టు రైతు మహాసభ అధ్యక్షుని హర్షం

గుంటూరు, జులై 2— దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి కుమార్తె కొండా పార్వతీదేవిని రాష్ట్ర శాసనమండలికి గవర్నరు నామినేట్ చేయడంపట్ల నాగార్జునసాగర్ ఆయకట్టు రైతు మహాసభ అధ్యక్షుడు శ్రీ పోదా సాంబశివరావు హర్షం ప్రకటించారు.

ఆమె చిరకాల సేవలను ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ప్రధాని ఇందిరా గాంధి గుర్తించి, ఆమెకు ఈ గౌరవ స్థానమివ్వడం ఎంతో ముదావహమని అన్నారు.

గ్రామీణ మహిళలకు ఆమె ఎంతో సేవ చేశారని అన్నారు ఈ మూడు సంవత్సరాలలో ఆమె దేశానికి, ఆంధ్ర ప్రజలకు గణనీయమైన సేవ చేయగలరని ఆశిస్తున్నామని అన్నారు.

సజ్జాపురం పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం

పంతమాగులూరు, జులై 3— ప్రకాశం జిల్లా పంతమాగులూరు మండలానికి చెందిన సజ్జాపురం మండల పాఠశాల భవనానికి మండల అధ్యక్షుడు శ్రీ చంతా వీరయ్య ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

జిల్లాపరిషత్ బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఇంజనీరింగ్ సూపర్ వైజరు శ్రీ రామారావు పబ్లిక్ రిలేషన్స్ అధికారి శ్రీ నాగేశ్వరరావు, సర్పంచ్ ఇ వెంకటరావు శ్రీ కొండయ్య మాట్లాడారు. కొప్పరం కరణం శ్రీ ఆర్. రామచంద్రరావు స్కూలు వర్షిలకు పరాశాల కొరకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ గంధ్రు లింగయ్య, శ్రీ గంధ్రు వెంకటేశ్వర్లు పాఠశాల అభివృద్ధికి విరాళంగా ఇచ్చారు.

పంచాయతీసర్పంచ్ శ్రీ వంకాయలపాటి రాఘవయ్య వందన సమర్పణం చేశారు.

గడివేములలో శ్రీ నరాల రామారెడ్డి అష్టావధానం

గడివేముల, జులై 3— కర్నూలుజిల్లా గడివేములలో యూత్ క్లబ్బు ఆధ్వర్యాన పొదుటూరుకు చెందిన కళాసాధకుడు శ్రీ నరాల రామారెడ్డి ఇటీవల సంస్కృతాంధ్రాలలో అష్టావధానం చేశారు.

శ్రీ ఎం. డి. వెంకటసుబ్బయ్య సభకు అధ్యక్షత వహించారు.

యూత్ క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ డి. వెంకటరెడ్డి కవి, పంతులుకు స్వాగతం పలికి సభకు పరిచయం

పట్టణాలలో మంచినీటి సప్లయికి బృహత్ పథకం

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు నిడదవోలు సభలో మంత్రి శ్రీ మాణిక్‌రావు వెలడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నిడదవోలు, జులై 3—

రాష్ట్రంలోని మునిసిపాలిటీలలో మంచినీటి సప్లయికి బృహత్ పథకాన్ని అమలు జరపడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని మంత్రి శ్రీ ఎమ్ మాణిక్‌రావు నిన్న ఇక్కడ మునిసిపల్ ఆఫీసు నూతన భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

కానసమండలికి అసెంబ్లీ వియోజక వర్గంనుంచి ఎన్నుకోబడిన శ్రీ పాలడుగు వెంకట్రావు (కాంగ్రెస్)



రాష్ట్ర కానసమండలికి కానసన సభనుంచి తిరిగి ఎన్నికైన శ్రీ షంషేర్ బేగ్ (కాంగ్రెస్)

నరసీపటం కమిటి విచేదికను ప్రభుత్వం అమలుపర్చవలసిందని ప్రభుత్వానికి కొమ్మిది కోట్ల రూపాయల వ్యయం అవుతుందని మున్సిపల్ వ్యవహారాల మంత్రి ప్రకటించారు.

రెండున్నరలక్షల రూపాయల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించారు. ప్రారంభోత్సవ సభకు మునిసిపల్ చైర్మన్ శ్రీ కె. శ్రీరాములు అధ్యక్షత వహించారు.

పురవాసుల సంఘాలతో కొన్ని సమస్యలనా సంబంధమైన మార్పులు తీసుకొని రావడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు మంత్రి తెలియజేశారు.

నూతన భవనం త్వర పూర్తి అయినందుకు ఆయన హర్షం ప్రకటించారు.

మునిసిపల్ కమిషనరు శ్రీ వి. తిరుపతిరావు వందన సమర్పణ గావించారు.

ఈ సభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ బాపిరెడ్డి, కొవ్వూరు సరకారు పురపాలక సంఘాల అధ్యక్షులు హాజరైనారు.

ఉచిత వైద్యశాలలను పేయింగ్ ఆసుపత్రులుగా మార్చే ప్రతిపాదన

పరిశీలించవచ్చునని మంత్రి శ్రీ నరసారెడ్డి సూచన

హైదరాబాద్, జులై 3— ఉచితంగా వైద్య సౌకర్యం కలిగించే ఆసుపత్రులను "పేయింగ్ ఆసుపత్రులు" గా మార్చాలన్న ప్రతిపాదన పరిశీలించవచ్చునని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి నిన్న సాయంత్రం సూచించారు.

రాష్ట్ర సివిల్ ఆసుపత్రుల సర్వజన సంఘం నగర శాఖ వారికి మంత్రి శ్రీ పి. నరసారెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ ఈ సూచన చేశారు.

సభకు ఆరోగ్యశాఖమంత్రి శ్రీ ఇబ్రహీం అలీఖాన్ అధ్యక్షత వహించారు.

గ్రామీణ ప్రాంతాలలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉచితపర ఆసుపత్రులలో అంతగా సౌకర్యాలు లేకపోవటమే కాక, అదేవిధంగా ఇదివరకు తగు సౌకర్యాలు కలిగించలేకపోతున్నమాట కూడా నిజమే, కాని ఆర్థిక కొరతవల్ల ఈ ఇబ్బందులు కలుగుతున్నాయని, ఉన్న ఆర్థిక వనరులతోనే వీలైనంత సక్రమంగా వసతులు కల్పించాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని మంత్రి శ్రీ నరసారెడ్డి వివరించారు.

ఈ సందర్భంగా వెలువరించిన విశేష సంచికను రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ అనగాని భగవంతరావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్లకు, సివిల్ ఆస్పత్రి సిబ్బందికు, ఇతర వైద్య సిబ్బందికి లాభకరమైన వేతన శ్రేణిని కూడా ఇవ్వవలసిన అవసరం ఉందని వెల్లడించారు. "కాని మంచి కార్యక్రమానికి లాభకరమైనకార్యక్రమానికి" ఆర్థిక హామీలు యిచ్చేందుకు ఆర్థిక మంత్రిగా నేనుకలవాడను అని అన్నారు.

అంతకుముందు రాష్ట్ర సంఘ అధ్యక్షుడు డాక్టర్ ఎ. గోపాల కృష్ణ సివిల్ అసిస్టెంట్ సర్జన్లు తదితర డాక్టర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను వివరించారు.

ఆహ్వాన సంఘ అధ్యక్షుడు గాంధీ మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ టి. నరసింగరావు ముఖ్య అతిథులకు, సభికులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి డాక్టరు ఎస్. టి. రాములు నివేదిక చదివారు.

విద్యుత్ బోర్డులో ఉన్నత పదవులు

ప్రమోషనతో భర్తీచేయాలని చీఫ్ కంట్రోలర్‌కు సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 3— ఆంధ్రప్రదేశ్ విద్యుత్శక్తి మండలి అకౌంట్స్ విభాగంలో వున్న ఆర్థికాధికారుల, అడ్వాన్స్ అకౌంటెన్సీలో ఉద్వీర్ణులు కావడానికి వచ్చే సంవత్సరం మార్చి వరకు అవకాశం ఇవ్వాలని మండలి వాణిజ్యవిభాగ ఉద్యోగుల సంఘం చీఫ్ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్ శ్రీ పి. వ్యాసారావుకి విజ్ఞప్తి చేశారు.

ఈ సంఘంలో ప్రస్తుతం పదవులకు పోటీగా నియమించడాన్ని ఆపివేసి, ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్‌సింగ్ విజ్ఞప్తిచేశారు.

అగ్నిబాధితులైన చేనేత చేతి, వృత్తుల వారికి బుణాలు

ప్రభుత్వం ఉత్తర్వు

విజయవాడ, జులై 3— ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రసాద్ కోటయ్య ఈ కింది విధంగా తెలియచేశారు:

"చేనేత కాంగ్రెసు కోరినమీదట అగ్నిప్రమాదాలలో ఇండస్ట్రీపాటు, మగ్గం, తదితర సామగ్రిని కోల్పోయిన చేనేత వారిగ్రామీణులకు, తదితర చేతివృత్తుల ప్రజలకు, వారి పరిశ్రమను పునరుద్ధరించుకొనుక్కొని, వృద్ధిని కొనసాగించడానికి వీలుగా ప్రతి ఒక్కరికీ అయిదు వందల రూపాయల బుణాన్ని మంజూరు చేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతనెల 23 వ తేదీన జారీచేసిన ఉత్తర్వులలో జిల్లా కలెక్టర్లకు ఆదేశించింది.

అగ్నిబాధితుల సహాయం కొరకు జిల్లా కలెక్టర్ల ఆదేశంలో వుంచిన కొద్దిపాటి నిధుల నుండి ఈ బుణాలను మంజూరు చేయవలసిందని ప్రభుత్వం చెప్పింది.

విత్త విధులు బాధిత వర్గంలో జిల్లా కలెక్టర్లు ప్రభుత్వానికి తెలియచేసి అవసరపు నిధులను రాబట్టుకొనవచ్చు.

వివిధ జిల్లాలలోని అగ్నిబాధితులైన చేనేత, తదితర చేతివృత్తుల ప్రజలు వారి జిల్లా కలెక్టరుగారినుంచి అట్టి బుణాలను పొందడానికి వెంటనే దరఖాస్తులను పెట్టుకొనవలసిందిగా కోరుతున్నాను.

"కవికొండల వర్ధంతి"

గుంటూరు, జులై 3—ప్రసిద్ధ కవి శ్రీ కవికొండల వేంకటరావు స్మరణీయ వర్ధంతి సభ రాబోవు శనివారం సాయంత్రం ఆరు గంటలకు ఇక్కడి అరండల్ పేట డాక్టరు కె. వి. కృష్ణమూర్తి నిస్కృత కళాశాల శ్రీ "అమరేంద్ర" అధ్యక్షతన 'అభినవాంధ్ర నవయువ సమస్య' అధ్యయన జరుగుతుంది.

ఒంగోలులో నూతన కళాశాల ప్రారంభానికి సన్నాహాలు

లక్షా యాభై వేలు విరాళంగా ఇవ్వడానికి తిమ్మసముద్రం మహిళ సంసిద్ధత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 3—

ఒంగోలులో మొదటి గ్రేడు కళాశాలను ప్రారంభించడానికి లక్షా యాభై వేల రూపాయలు విరాళంగా ఇచ్చేందుకు తిమ్మసముద్రం గ్రామానికి చెందిన శ్రీమతి కరణం నాగరత్నమ్మ తమ సంసిద్ధతను వెల్లడించారు అయితే ఈ కళాశాలకు "వెలిది వెంకటేశ్వర్లు, మంగమ్మ కళాశాల" అని పేరు పెట్టాలని ఆవిడ ఒక షరతు విధించారు

ఈ సంవత్సరంనుంచి ప్రారంభించాలని అనుకున్న ఈ కళాశాల స్థాపనకు 20 ఎకరాల భూమి, మరికొన్ని కట్టడాలు సేకరించేందుకు మాజీ మంత్రి శ్రీ ఎన్. చెంచురామనాయుడు, శ్రీ ఎం. భాస్కరరావులతో ఒక కమిటీ ఏర్పడింది.

ఒంగోలు సమితి ప్రెసిడెంటు శ్రీ పి. చెంతయ్య, కొండపి సమితి ప్రెసిడెంటు శ్రీ జి. డి. రామస్వామి చౌదరి ఈ కమిటీలో మిగిలిన సభ్యులు. నాయుడుపాలెంకు చెందిన శ్రీ డి. ఆంజనేయులు కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

తిమ్మసముద్రానికి చెందిన శ్రీ వెలిది వెంకటేశ్వర్లు భార్య శ్రీమతి మంగమ్మ, తల్లిదండ్రులు శ్రీ కరణం రామయ్య, శ్రీమతి నాగరత్నమ్మల పేరుతో ఒక ప్రాథమిక పాఠశాల భవనం నిర్మించేందుకు 15 వేల రూపాయలు విరాళం ఇచ్చేందుకు సంసిద్ధతను వెల్లడించారు.

"ఆంధ్రజ్యోతి" - రాష్ట్ర అగ్నిబాధితుల సహాయ నిధికి విరాళాలు

వెంటనే వసూలుచేసి పంపాలని తన శాఖలకు ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పరిషత్తు ఆదేశం

హైదరాబాద్, జులై 3— అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు ఆంధ్రప్రదేశ్ సంఘటనా కార్యదర్శి శ్రీ పిన్నా వెంకటేశ్వర్లు ఈ కింది విధంగా తెలియచేశారు:

"అగ్ని బాధితుల సహాయార్థం "ఆంధ్రజ్యోతి" పత్రిక ద్వారా పేర్కొనబడిన ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయ నిధి సమయోచితమైనది, ఉన్నతమైనది. అందరి సహకారం లభించగలిగినది.

విద్యార్థి పరిషత్తు శాఖలన్నింటికీ కళాశాలలు తెరచి, సరిగా ప్రారంభించగానే సహాయ నిధి వసూలుచేసి "ఆంధ్రజ్యోతి" పత్రికకు పంపవలసిందిగా ఆదేశాలను ఇచ్చాము.

ప్రభుత్వంచేసే సహాయ కార్యక్రమాలకు పరిపూరకంగా పత్రికా ప్రతినిధులను చేర్చవలసిందిగా అవసరం.

"ఆంధ్రజ్యోతి"వారు తలపెట్టిన ఈమహాయజ్ఞం విజయవంతంగా జరుగవలసిందిగా కోరుతున్నాము."

'ఇంకా వసూలు చేయండి'

దావల్లి, జులై 3— మచిలీపట్నం ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ దావల్లి బ్రాంచి యూనిట్ కార్యదర్శి శ్రీ కర్ల పాలెం మదుసూదనరావు ఈ కింది విధంగా తెలియచేశారు:

"ఆంధ్రజ్యోతి" వారు ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయ నిధి మహోత్కృష్టమయినది, కాని, దురదృష్టవశాత్తు అశించినంత ఎక్కువగా ఉదారులు కదలకపోవడం విచారకరం.

ఇకనైనా ఉద్యోగులు, కార్మికులు తదితరులు ముందుకువచ్చి తమ శక్తికొలదిన లేకుండా విరాళాలను వసూలుచేసి పంపగలరని విశ్వసిస్తున్నాను."

అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం

కొత్తగూడెం, జులై 3— పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ బోయినపల్లి రామయ్య చంద్రుగొండ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటరాగా, మర్రిగూడెం, చంద్రుగొండ, బోళగూడెం అనంతరం గ్రామాలను సందర్శించి మొన్న ఆయా గ్రామాలలోని అగ్నిబాధితులైన 55 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి వందరూపాయలు వంచి పెట్టారు.

"లాకౌట్ బెదరింపులు మానుకోవాలి"

ప్రైవేటు పరిశ్రమల యజమానులకు మంత్రి శ్రీ అంజయ్య హెచ్చరిక

హైదరాబాద్, జులై 3— ప్రైవేటు రంగంలో వున్న పరిశ్రమల యాజమాన్యవర్గం లాకౌట్ చేస్తామనే బెదిరింపులు మానుకోవాలని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య నేడు హెచ్చరించారు.

శ్రీ అంజయ్య నేటి ఉదయం ప్యాసెంజర్ ఎలక్ట్రికల్ ట్రాక్షన్ వర్క్ కార్మికుల వసతి గృహానికి ప్రారంభోత్సవం చేస్తూ అలా బెదిరింపు సంస్థలను తక్కువదిద్దేందుకు ప్రభుత్వం వెనుకాడదని అన్నారు

రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ కె. ఎం. ఖాన్ అధ్యక్షత వహించారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పద్మాదేవి రంగనాథ్ అతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

శ్రీ వుసానిలాల్ తాకూర్ అతిథులకు స్వాగతం చెప్పారు.

182 అగ్నిబాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నల్లజర్ల సమితి గ్రామంలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, జులై 3— పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజులు ఇటీవలి అగ్నిప్రమాదంలో పెక్కు ఇళ్లు దగ్ధమైన నల్లజర్ల సమితిలో పర్యటించి గ్రామాన్ని సందర్శించారు.

స్థానిక తహసీల్దారు శ్రీ జి. దాసిరెడ్డి మూర్తి అగ్నిప్రమాదం కారణంగా నిర్వాసితులైన 182 కుటుంబాలవారికి నిమిత్తమై పంచ రూపాయలవరకు ధన సహాయం చేయుటతోపాటు మూడు వందల రూపాయల మేరకు బుణాలను మంజూరు చేశారు.

సహకార గృహనిర్మాణ సంస్థ

తాడేపల్లిగూడెం సహకార గృహనిర్మాణ సంస్థ సభ్యులు వాటాలవారికి ఈ క్రింది వారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

అధ్యక్షులు శ్రీ పి. హనుమంతరావు, కార్యదర్శి శ్రీ కె. వేంకటేశ్వరరావు, కోశాధికారి శ్రీ జి. వి. రత్నం, వి. ఎస్. రావు కె. ఆర్. రావు శ్రీమతి ఎ. అరుణ.

తంతితిగిలి చోరీ కేసులో ఆరుగురికి జైలు శిక్షలు

తాడేపల్లిగూడెంలో పోస్టు ఆఫీసు ఇన్స్పెక్టరు శ్రీ అల్లూరి సుబ్బారావు, విజయవాడ పోలీసు ఎస్. ఐ. ఇన్స్పెక్టరు శ్రీ ఎం. హనుమంతరావు తొట్రుపాటులో ఆరుగురికి లక్షాంపూడి - తాడేపల్లిగూడెం; కడియపులంకల మధ్య సుమారు 21 కిలో గ్రాముల తంతి రాగి తీగలను అపహరించారన్న అరోపణపై అరెస్టు చేసినవారిని స్పెషల్ మెజిస్ట్రేటు వద్ద హాజరు పర్చారు. రాజమండ్రిలోని గౌరవ స్పెషల్ మెజిస్ట్రేట్ శ్రీ ఎస్. వెంకటస్వామి గత నెల 21 న అరుగురు నిందితులకు పదేపదిగా ఆరు వారాల కఠిన (శ్రమ) శిక్షలు విధించారు.

లోమడుహత్యకేసులో ఇద్దరికి యావజ్జీవ జైలు శిక్ష

విశాఖపట్నం, జులై 3— శ్రీకాకుళం జిల్లాలో మద్యం కేసులో రెండవ అనుబంధ నిందితుడు వ్యాపారి శ్రీ కె. ఎల్. నరసింహారావు ఇద్దరికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.

మాదాంగి అప్పనరావు ఈరుకోట సోమయ్యలకు శిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం అప్పనరావు తుమ్మలపాలెం పూర్వక రామారావు అనే వ్యక్తిని 1969 ఏప్రిల్ 29 వ తేదీన కార్పొరేషన్ పరిధిలో హత్యచేసి పోలీసుల దృష్టిని మరల్చడానికి పోలీసయ్యి విద్రలపాలు.

కొత్తగూడెంలో కలరా సోకి 58 మంది మృతి

చుట్టుప్రక్కల మరి ఆరుగురి దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, జులై 3— పట్టణంలో గతనెల 30 వ తేదీనాటికి కలరా వ్యాధి వల్ల 58 మంది మరణించారు. 28 వ తేదీనాటికి పట్టణానికి చుట్టువల్ల గ్రామాలలో పది మందికి వ్యాధి సోకింది. అందుగురు చనిపోయారు. వ్యాధి నిరోధానికి తగు చర్యలు తీసుకున్నట్టు జిల్లా వైద్యాధికారి తెలియజేశారు.

బుమ్మం, ఎర్రగుంట, కొత్తగూడెం చెందిన అరుగురు డాక్టర్లు, 15 మంది ఆరోగ్య శాఖ సిబ్బంది, 15 మంది మిగిలిన వైద్యులు, ముగురు హెల్త్ విజిటర్లు రాత్రింబవళ్లు సేవచేస్తున్నారు.

ఇంతకుముందు కొటాయించిన వెయ్యి రూపాయలకాక, మరి వెయ్యి రూపాయలను మందులు కొనుగోలు నిమిత్తం ఆరోగ్య శాఖాధికారులకు ఇచ్చినట్టు ఆర్. డి. ఓ. తెలియజేశారు.

మార్కెట్‌లో ఈ నియ్యం ధర కిలో రు. 1.40 గా వున్నది.

ఆర్. టి. సి. డిపో గుమాస్తాల పరీక్షలు

వెంటనే నిలుపుచేయాలని నేషనల్ యూనియన్ వర్కర్ల అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, జులై 3— ఆంధ్ర ఆర్. టి. సి. నేషనల్ వర్కర్స్ యూనియన్ అత్యవసర సర్వసభ్య సమావేశం అధ్యక్షులు శ్రీ కాకాని రామమోహనరావు అధ్యక్షతన జరిగింది.

ఆర్. టి. సి. యాజమాన్యం ఈనెల తొమ్మిదవ తేదీన నిర్వహించే అసిస్టెంట్ డిపో గుమాస్తాల పరీక్షలను గురించి దీర్ఘంగా చర్చించింది. పరీక్షలను నిలుపుదల చేయవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

ఈ జిల్లాలోని కార్మికులను ఉద్యోగంలో నుంచి తొలగించడానికి అవలంబించిన క్రమశిక్షణ చర్యలను రద్దు చేయవలసినదిగా కోరుతూ తీర్మానించారు.

కొత్త పేరాలను ప్రకటించడంలో జరుగుతున్న జాప్యానికి ఆందోళన వ్యక్తం చేశారు.

సూపర్ బజార్‌లో ఎఫ్. సి. ఐ. బియ్యం

విజయవాడ, జులై 3— ఒకటవ డివిజన్ పరిధిలో ఇక్కడి సూపర్ బజార్లు, ఎఫ్. సి. ఐ. బియ్యం అమ్మే డిపోలు ఎ. ఎల్. కలెక్టరు ఇంద్రయ్య పేరిట కార్పొరేషన్ ఆఫీసు ఇంటింటా వారినుంచి కొనుగోలు చేసిన సెంబ్లు బియ్యాన్ని కిలో రు. 1.28 కి విక్రయిస్తున్నట్లు జోనల్ మేనేజరు శ్రీ కొలిచెంగయ్య తెలియజేశారు.

మార్కెట్‌లో ఈ బియ్యం ధర కిలో రు. 1.40 గా వున్నది.

విజయవాడలో నాటకోత్సవాలు

విజయవాడ, జులై 3— ఇక్కడి దక్షిణ మధ్యరైల్వే ఇన్‌స్టిట్యూట్ వారు వచ్చే నెల 12 వ తేదినుంచి జరపనున్న ద్వితీయ నాటకోత్సవాల పోస్టర్లనున్న సమావేశాలవారు ప్రవేశ దరఖాస్తులను పంపుకొనే తేదీని పొడిగించారు. ఈ నాటకోత్సవాలకు వారి అర్హతను ఇన్‌స్టిట్యూట్ వారికి చేరవలసివున్నది.

మాంటిస్సోరి స్కూల్ ఆదర్శం

విజయవాడ, జులై 3— ఇక్కడి పద్నాలుగవ మాంటిస్సోరి హైస్కూలునుంచి మొన్నటి పదవ తరగతి పరీక్షలకు ఇంగ్లీషు మీడియంలో 31 మంది విద్యార్థులు హాజరుకాగా 30 మంది కృతార్థులయారు.

ప్రకాశంగారి స్వగ్రామం యాత్రా కేంద్రంగా మార్పు

శత జయంతి సంఘం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) ఒంగోలు, జులై 3—

టంగుటూరి ప్రకాశం పంతులుగారి సొంత భూమి విజయస్థంభం వున్న దేవరంపాడు గ్రామాన్ని ఒక యాత్రా కేంద్రంగా మార్చవలెనని "ఆంధ్ర కేసరి" శతజయంతి ఉత్సవాల సంఘం సమావేశంలో సూచించారు

నిన్న ఇక్కడ జిల్లా కలెక్టరు కార్యాలయంలో జిల్లా రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ యు. కె. రే అధ్యక్షతన "ఆంధ్ర కేసరి శత జయంతి ఉత్సవాల సంఘంవారి సమావేశం జరిగినది.

సమావేశంలో శ్రీ దామిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ ప్రకాశంగారి పేర ఈ జిల్లాలో పెద్ద ఎత్తున శతజయంతి ఉత్సవాలను జరపవలసిన బాధ్యత ఈ జిల్లా వాసులమీద ప్రత్యేకంగా కలదని, ఈ జిల్లా ప్రకాశంగారి జన్మ, మరణాలకు చెందినదిగా, జిల్లాలో ప్రకాశంగారి పేరు చిరస్థాయిగా నిలవడానికి కాంస్య విగ్రహం స్థితేందు, హాస్పటల్‌ను నిర్మించవలెనని సూచించారు.

శ్రీ క్రొవ్విడి లింగరాజు మాట్లాడుతూ ఒంగోలులో ప్రకాశంగారి పేర చిరస్మరణీయంగా ఒక కార్యక్రమాన్ని చేపట్టి ప్రచారం చేయవలెనని కోరారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ ఈ జిల్లావాసులంతా ప్రకాశం ప్రకాశంగారి తర్కితను ప్రచారం చేయవలెనని కోరారు.

శ్రీ నూనె పుల్లారావు ఒంగోలు రంగరాయుడు చెట్టువద్దగల గృహంలో ప్రభుత్వం వారు ప్రకటించి తెలిపే ఎవరి కార్యక్రమాన్ని చేపట్టవలసినదని అన్నారు

శ్రీగుండ్లాపల్లి ఆదినారాయణ, శ్రీప్రకాశకోటయ్య ప్రసంగిస్తూ, ప్రకాశంగారు గ్రామసీమలను స్వర్గధామాలుగా చేయడానికి పల్లెటూరి డెవలప్‌మెంట్ స్కీమును చేపట్టారని, ఆయన ఆశయాలు నెరవేరడానికి తమవారు విద్యాలయాలను స్థాపించవలెనని చెప్పారు.

వేటపాలెం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ రొండా రామస్వామిరెడ్డి ప్రకాశంగారి జన్మస్థలమయిన వినోదరాయుడుపాలెంలో మంచినీటి బావులతో ఆస్పత్రి ప్రజలకు ప్రకాశంగారి స్మారక భవనాన్ని నిర్మించాలని, దానికి "ఆంధ్ర కేసరి" ఒంగుటూరు ప్రకాశం పంతులుగారి పేరును పెట్టాలనీ, శతజయంతి సందర్భంగా ముఖ్యమంత్రిచేత దానికి ప్రారంభోత్సవం చేయించగలమని వివరించారు.

కేంద్ర కమిటి సభ్యులు శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, దామిలాల గోపాలకృష్ణయ్య, క్రొవ్విడి లింగరాజు దేవరంపాడు వెళ్ళి విజయ స్థంభాన్ని ప్రకాశంగారి స్థలాన్ని చూచి ప్రకాశంగారి సహధర్మచారిణి శ్రీ సాధు విజయమామాజీ గృహానికి వెళ్ళి ఆయన కుటుంబ సభ్యులను కలుసుకొన్నారు

సమావేశానికి స్థానికులు శ్రీ మోవ్వత్తి పున్నయ్య చౌదరి, శ్రీడి.వి.రమణారెడ్డి, పబ్ కలెక్టరు మొదలయినవారు వచ్చారు,

శ్రీ దారా గోపాలాచార్య వందనసమర్పణం కావించారు.

దుర్బలవర్గాల అభ్యున్నతికి ప్రభుత్వ కృషి

తెలంగాణా పద్మశాలీ సభలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, జులై 3— సమాజంలో దుర్బల, వెనుకబడిన వర్గాల వారికి ఇతరులకంగా తోడ్పడడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి యించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న ఇక్కడ జరిగిన తెలంగాణా పద్మశాలి మహాసభ ప్రసంగిస్తూ చెప్పారు

దుర్బల, వెనుకబడిన వర్గాల వారికి అన్నిరంగాలలో తోడ్పడడానికి ప్రభుత్వం ఇప్పటికే పథకాలు తయారుచేయడం ప్రారంభించిందని ఆయన తెలిపారు.

ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తన ప్రణాళికలు, ప్రణాళికలలో చేర్చవిధానాలకు విధులనుండి నిధి మొత్తాలను ప్రత్యేకించడం జరిగిందని అన్నారు

పద్మశాలీలు పెక్కు సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్న దుర్బల వర్గాలకు చెందినవారు కావడంవల్ల వారిని కూడ ప్రభుత్వం తగు విధంగా ప్రోత్సహించవలసి అవసరం వున్నదన్న అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి వ్యక్తంచేశారు.

పద్మశాలీలలో పన్నుహితం పెంచడానికి కలిగివున్న చేనేత పరిశ్రమను ఇతోధికంగా ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఆయన వివరించారు

సికింద్రాబాద్ బోయ్స్ స్కూల్స్ హెడ్ క్వార్టర్స్ భవనంలో నిన్నటి నుంచి జరుగుతున్న తెలంగాణ పద్మశాలీల రెండురోజుల మహాసభకు అంజనగౌడ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ కమిషనర్ శ్రీ ఎం. రామన్న అధ్యక్షత వహించారు.

విజయవాడలో నాటకోత్సవాలు

విజయవాడ, జులై 3— ఇక్కడి దక్షిణ మధ్యరైల్వే ఇన్‌స్టిట్యూట్ వారు వచ్చే నెల 12 వ తేదినుంచి జరపనున్న ద్వితీయ నాటకోత్సవాల పోస్టర్లనున్న సమావేశాలవారు ప్రవేశ దరఖాస్తులను పంపుకొనే తేదీని పొడిగించారు. ఈ నాటకోత్సవాలకు వారి అర్హతను ఇన్‌స్టిట్యూట్ వారికి చేరవలసివున్నది.

మాంటిస్సోరి స్కూల్ ఆదర్శం

విజయవాడ, జులై 3— ఇక్కడి పద్నాలుగవ మాంటిస్సోరి హైస్కూలునుంచి మొన్నటి పదవ తరగతి పరీక్షలకు ఇంగ్లీషు మీడియంలో 31 మంది విద్యార్థులు హాజరుకాగా 30 మంది కృతార్థులయారు.

త్రికాలవాణి

బుధవారం, జులై 5

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 7.15 వి.ఆర్. రోళయ్య: కార్నెట్. 8.20 హైదరాబాద్ ఎ వలె మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు, 12.05 వి. ఆర్. రోళయ్య: కార్నెట్, 1.10 ఎనిడియంలు, 1.31 మహిళాసమాజం. సా॥ 5.30 ఎస్. అణ్ణామలై, 6.15 లలితసంగీతం: ఎం. కాసేశ్వరరావు, 6.30 జానపదగేయాలు, 6.45 వెలగుబాట 6.55 కబుర్లు. 7.15 సంగీతం. 7.45 లలితగీతాలు నాటిక, 8.15 లలితసంగీతం: ఎం. కాసేశ్వరరావు 9.15 స్పాట్ లైట్. 9.30 వేదనాదం ప్రోగ్రాం ఆఫ్ టాక్స్. 9.45 సుబ్బలక్ష్మి సంగీత్, 10.00 ఎస్. అణ్ణామలై వాయులీ.

హైదరాబాద్—ఎ (405.4 మీ)

ఉ॥ 7.15 ఎస్. ఎల్. ఎస్. కాత్రి వయోలిన్, 7.45 వాద్యగోష్ఠి, 8.21 జయలక్ష్మి బాలసుందరం, మ॥ 11.45 ఉన్నతపాఠశాలకు, 12.05 జయలక్ష్మి బాలసుందరం, 1.30 మహిళాసమాజం, సా॥ 5.30 విజయవాడ వలె, 6.30 గ్రామసీమలు, 7.15 ఇలా నాకిచ్చి. 7.45 నాటిక, 8.15 ఎస్. ఎల్. ఎస్. కాత్రి వయోలిన్, 9.15 ఇజగు పాడుగు ప్రాంతాల సంగీతం, 9.30 వేదనాదం ప్రోగ్రాం ఆఫ్‌టాక్స్. 9.45 పద్మముఖి సత్కతం.

హైదరాబాద్-బి (217.4మీ)

ఉ॥ 6.40 ఈశ్వర అల్లా తేరేనాం, 7.45 వర్ యూనివర్సిటి సూడెంట్స్, మ॥ 2.00 కాత్రీసంగీత్, 2.30 ఉన్నత పాఠశాలలకు. 2.50 సుగంధంగీత్, సా॥ 7.20 పల్లెపట్టు, 7.50 మీరు తదివారా? పుస్తక సమీక్ష, 8.05 ఏకపాత్రాభినయం: ఆర్. ఆర్. కవెరి., 8.35 సుగంధంగీత్, 9.33 రంజానీఖాన్: సారంగి.

మద్రాస్ - ఎ (211.3 మీటర్లు)

ఉ॥ 6.35 సంగీతాత్మకం. ఎస్. జి. కిట్టప్ప. 7.25 సంగీతమంజరి. 7.45 బూదలూరి కృష్ణమూర్తి కాత్రీగీత్, గోటువాద్యం. మ॥ 1.04 సి. సుబ్రహ్మణ్య పిళ్లై: వయోలిన్. 12.40 మెల్లిశ్రీ: సి. శ్రీనివాస. 1.30 ఏ. ఎస్. కోకిలం. గాత్రం. 2.10 వాద్యగోష్ఠి. 2.30 పోలగం జి. మంగళం, సా॥ 5.04 సి. మద్రహ్మణ్యపిళ్లై: వయోలిన్. 6.30 వాద్య సంగీతం. 7.30 వ్యవసాయదారులకు. 8.04 నాటిక. 8.30 పి. ఎస్. కోకిలం: గాత్రం. 9.15 ఇళైచెల్వం. 9.45 పీరియర్ నాటిక, 10.00 విజయలక్ష్మి కేర్తన సమర్పణ: ఆర్. నాగరాజన్.

మద్రాస్—బి (127.4మీ.)

ఉ॥ 7.45 రవీంద్ర సంగీత్, మ॥ 12.40 వాద్య సంగీతం, 12.50 మద్రాస్ ఎ వలె సా॥ 6.30 అందరూ పావులే, నాటిక రచన: రావి కొండలరావు. 7.15 ఇలయ భారతం. 9.15 స్పాట్ లైట్. 9.30 వేదనాదం ప్రోగ్రాం ఆఫ్ టాక్స్. 9.45 వాద్యసంగీతం.

వర్గీకృత ప్రకటన

పర్కర్లు కావలెను

పేర్సి పర్కర్లుగా డి. 160—270 శాతంమీద పరిచయంకు తగిన విద్యార్హత గలవారి మంచి దరఖాస్తులు కోరబడుతున్నవి, తిరుగు జాబులకు 55 పై. పోస్టల్ స్టాంపులు (రిప్లాయికోసం) జతపరచి మూడురోజులలోగా దరఖాస్తులు పంపగోరుజాబు. కరస్పాండెంట్, హైదరాబాద్ వర్క్స్, కర్నూల్, పంచ్యాల R. S.

పెద్దాపురం మునిసిపాలిటీ

ప్రకటన

1965 నం. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షనులు 81 (1) 114 115, 116, 117, 118 119 క్రింద ఇచ్చిన పన్ను సెక్షనుల్లోని ఆరవ చేయబడిన అధ్యర్థనలు మేరకు ఎన్ను చదివిన పన్నులు వసూలు చేయడానికి పెద్దాపురం మునిసిపాలిటీలో తీ క్రింది షెడ్యూలులో వివరించి రేట్లు ప్రకారము అధ్యర్థనలు ఇన్నట్టు వసూలు చేయడానికి పెద్దాపురం మున్సిపల్ కౌన్సిలీ వారు..... ..... ది 27-3-72 వ తేదీ గల నెంబరు 485 తీర్మానము ఆమోదించి యున్నారు. పైన చదివిన తీర్మానము ప్రకారము మున్సిపాలిటీ చట్టములోని సెక్షను 81 (2) ప్రకారము మునిసిపాలిటీ ఎదుటా అధ్యర్థనలు ఎన్ను ది 1-10-72 వ తేదీనుండి వసూలు చేయదలచినారు. అందుచే పెద్దాపురం పురజనులందరికీ యిందు మూలముగా తెలియజేయునది మేమనగా పైన ఎన్ను పన్నులు విధింపు విషయమై ఏ వ్యక్తిపైన నక్షేపణలు గాని, అభ్యంతరములు గాని ఉన్నచో తగు నోటీసు కలెక్టరు తేదీలోగాయితే ఆయన వారము లోపల మున్సిపల్ కమీషనరు వారికి వ్రాత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది. అట్లు తెలియజేయని యెడల మరి నోటీసేమీ లేకనే తగ్గ క్రింది జాబితాలోని షెడ్యూలు దాఖలా నోటీసేమీ ప్రమేయము వారి అనుమతితో ఖరారు చేయబడును.

షెడ్యూలు

క్రమ సంఖ్య	వివరము	1.10.72 నుండి కట్టిన ఒక్క పన్ను
(1)	(2)	(3)
1.	భూమి, ఇండ్లు, భవనములు, గోడలు, బోర్డులు, ప్రేమలు స్థలములు, కట్టడములు వగైరాలమీద దీపాలంకరణగాని ప్రకటనలకు:	రు.
	ఎ) ఒక చ॥ మీటరు పరిమాణము వరకు	6.00
	బి) ఒక చ॥మీటరు మించి 2.50 చ॥ మీటరు వరకు దాటనంతవరకు	9.00
	సి) ప్రతి అదనపు 2.50 చ॥ మీటర్లకుగాని, అందలి భాగమునకుగాని	3.00
2.	ఎడుటలు, గుర్తులు, లేక మరి ఏ ఇతర అంతర్భాగంతో లాగాడే బాహవనముల మీదగాని, మనుష్యులేగాని, కిళ్ళు మరి ఏ ఇతర బాహవనములలో ఒక త్రాము. కాడేగాని మోయుటకు దీపాలంకరణకాని ప్రకటనలు:	
	ఎ) 5 చ॥ మీటర్లు పరిమాణము వరకు	38.00
	బి) ప్రతి అదనపు 5 చ॥ మీటర్లు లేదా అంతకు తక్కువ	33.00
3.	బాహవనములలో మోయుటకు దీపాలంకరణ ప్రకటన బోర్డులకు:	
	ఎ) 5 చ॥ మీటర్లు పరిమాణము వరకు	60.00
	బి) ప్రతి అదనపు 5 చ॥ మీటర్లు లేదా అంతకంటె తక్కువ	60.00
4.	ఇరువైపుల మనుష్యులుండి మోయుటకే దీపాలంకరణకాని ప్రకటన బోర్డులకు:	
	ఎ. ఒక చ॥ మీటరు కి స్థీర్ణము మించని ప్రతి ఒక బోర్డునకు	3.00
	బి. ఒక చ॥ మీటరు మించి 2.50 చ॥ మీటర్ల విస్తీర్ణము వరకు ప్రతి ఒక బోర్డునకు	5.00
	సి. ప్రతి అదనపు చ॥మీటరు లేక అందులోభాగమునకు ప్రతి ఒక బోర్డునకు	6.00
	ఇరువైపుల మనుష్యులుండి మోయుటకే దీపాలంకరణల బోర్డులకు:	
	ఎ. ఒక చ॥ మీటరు విస్తీర్ణము మించని ప్రతి ఒక బోర్డునకు	12.00
	బి. ఒక చ॥ మీటరు విస్తీర్ణముమించి 2.50 చ॥ మీటర్ల విస్తీర్ణము వరకు గల ప్రతి ఒక బోర్డునకు	18.00
	సి. ప్రతి అదనపు ఒక చ॥ మీటరు లేదా అందులో భాగమునకు	12.00
6.	భూమి, ఇండ్లు, భవనములు, ప్రేమలు, గోడలు, స్థంభములు, కట్టడములు, వగైరాలమీద దీపాలంకరణగల ప్రకటనలు:	
	ఎ. 0.20 చ॥మీటరు పరిమాణము వరకు	6.00
	బి. 0.20 చ॥మీటరు మించి 0.50 చ॥మీటరు పరిమాణమువరకు	13.00
	సి. 0.50 చ॥మీటరు మించి 2.50 చ॥మీటర్ల పరిమాణమువరకు	18.00
	డి. ప్రతి అదనపు 2.50 చ॥మీటరు లేదా అందులో భాగమునకు	18.00
	పబ్లిక్ ప్రదేశములో లాంతరు స్థంభాలకుగాని, ఆ మాదిరి ఏ ఇతర బాహవనములపైనగాని ప్రజలకు తెరపై ప్రదర్శించినకు ప్రకటనకు:	
	సి. 0.50 చ॥ మీటరు పరిమాణము వరకు	33.00
	బి. 0.50 చ॥ మీటరు మించి 2.50 చ॥ మీటరు పరిమాణము వరకు	38.00
	సి ప్రతి అదనపు 2.50 చ॥ మీటరు లేక అందులో భాగమునకు	38.00
7.	పీడుకకు అడ్డముగా పైన ప్రేలాడదీయు దీపాలంకరణ లేక ప్రకటనలు:	
	ఎ. ఒక చ॥ మీటరు పరిమాణము వరకు	6.00
	బి. ఒక చ॥ మీటరు మించి 2.50 చ॥ మీటరు పరిమాణము వరకు	9.00
	సి ప్రతి అదనపు 2.50 చ॥ మీటర్లు లేక అందులో భాగమునకు	9.00
	వగైరా: కమీషనరుగారిచే నిర్ణయించబడిన ప్రదేశములకు తప్ప గాక 8 వ అయిటమునందు చూపబడిన తప్ప అదియన.	
8	అధ్యర్థనలు పేడు కలిగికాని ఒక అడ్డకు ఇవ్వబడును అవి ప్రకటన వ్రాసిగాని గల దీపాలంకరణకాని బోర్డులపు చుట్టుకు:	
	ఎ. ఒక చ॥మీటరు పరిమాణమువరకు	3.00
	బి. ఒక చ॥మీటరు మించి 2.50 చ॥ మీటర్ల పరిమాణమువరకు	5.00
	సి. ప్రతి అదనపు 2.50 చ॥మీటర్లు లేదా అందులో భాగమునకు	5.00
10.	పేలుడుపదార్థం ప్రదేశములో బి బోర్డుల కాకుండా వేలము జరుగు ప్రదేశముయొక్క పరిధి ప్రాంతములో ఒకటిన్న, మునిసిపల్ లాంపు పోస్టులకు ఒకటిన్న మొత్తం రెండు బోర్డులకు మించకుండా పెట్టుకొనుటకు వేలదారులకు పర్మిషను ఇచ్చుటకు (మునిసిపల్ లాంపు పోస్టునకు బోర్డు తగిలించుటకయ్యే అద్దెతో సహా)	72.00
11.	అచ్చువేయబడిన ప్రకటనల ప్రదర్శించుటకుగాను:	
	(ఎ) 60 బై 86 సెం.మీటరు 61.44 సెం.మీటరు మునిటీ తరపున	33.00
	తరువాత వందకు	15.00
	ప్రతి అదనపు వందకు	12.00
	(బి) పై నిబంధనలకు పెద్ద ప్రకటనకు దామాషా ప్రకారం పెంచిన రేట్లు వర్తించబడును.	

ఎల్. వెంకటేశ్వరరావు,
కమీషనరు.
పెద్దాపురం మునిసిపాలిటీ.

పెద్దాపురం
28-6-72

ఢిల్లీలో వనమహోత్సవం సందర్భంగా శ్రీమతి సరస్వతీ గిరి రాష్ట్రపతి భవనంలోని తోటలో ఒక హామిడి మొక్కను నాటి దానికి నీరు పోస్తున్న దృశ్యం. చిత్రంలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కూడా చూడవచ్చు.

సిమ్లా ప్రజలకు ప్రెసిడెంట్ భుట్టో కృతజ్ఞతలు

సిమ్లా, జులై 3—

సుందరమైన సిమ్లా పట్టణంలో తాము వున్న అయిదు రోజులలోను ఇచ్చిన ఆతిథ్యానికి సిమ్లా ప్రజలకు పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ భుట్టో కృతజ్ఞతలు తెలియజేశారు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ భుట్టో సందేశాన్ని పాకిస్తాన్ దౌత్య కార్యాలయం ప్రధానాధికారి శ్రీ ఆలీ అష్రఫ్ యు ఎస్ ఐ విలేకరికి చదివి వినిపించారు.

భారతదేశంలోని కిసానులలో వున్న పేదరిద్యం శోచనీయం. పాయలకు అసమ ప్రతిపత్తి కల్గించాలి. శ్రీ భుట్టో అభిలాషలు తెలియజేశారు.

"మన్మర్షి గురించే మేము ఎక్కువగా ఆలోచిస్తున్నాం. మీ కుటుంబాలు, ఇంధువులు, వాకిస్తాన్ ప్రజలందరు మీ క్షేమం వస్తే. మీ మాతృదేశం తిరిగి రావాలని గాఢాభిలాషతో వున్నారు" అని శ్రీ భుట్టో తమ సందేశంలో యుద్ధ ఖైదీలకు తెలియజేశారు.

"మీ పనస్య త్వరలోనే పరిష్కారం అవుతుందనడం సందేహంలేదు" అని శ్రీ భుట్టో ఆ సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ భుట్టోకు సిమ్లాలో ఘనమైన విడ్కోలు

సిమ్లా, జులై 3— గత అర్ధరాత్రి తరువాత దర్శిత్మకమైన కాంతి ఒప్పందంపై సంతకం చేసిన తరువాత పేట ఉదయం పాకిస్తాన్ ప్రెసిడెంట్ జుల్ ఫికర్ అలీ భుట్టో ఇస్లామాబాద్ బయలుదేరి వెళ్ళే సమయంలో ఇక్కడి ప్రముఖులు వీడ్కోలు ఇచ్చారు.

ఇక్కడ అందరి హృదయాలు వద్ద ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ బయటకొచ్చిన భారత ప్రతినిధి వర్గం అయితుకు వీడ్కోలు ఇచ్చింది.

భారత పైమానిక దళానికి చెందిన హెలికాప్టర్లో పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ భుట్టో తండ్రి షహనవాజ్ బయలుదేరి వెళ్ళారు.

వాతావరణం సరిలేనందున ప్రయాణంలో జాప్యం

కరాచీ, జులై 3— వాతావరణం సరిగా లేనందున పేట ఉదయం కొమ్మిదిన్నర గంటలకు స్వదేశం బయలుదేరవలసిన ప్రెసిడెంట్ భుట్టో ప్రయాణం ఆలస్యమైంది.

పత్రికా గోష్ఠిలో ఆగ్రహించిన భుట్టో

ఇండియాలో తనపై దుష్ప్రచారం సాగుతున్నదట

సిమ్లా, జులై 3— పాకిస్తాన్ అధ్యక్షులు శ్రీ జుల్ ఫికర్ అలీ భుట్టో నేడు ఇక్కడి ఒక ఒకటారి సమావేశాన్ని పూర్తిగా కోల్పోయి ఎర్రబడిన ముఖంతో ఆగ్రహోద్రిక్తులయ్యారు. ముప్పావుగంట పేపు కొనసాగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో శ్రీ భుట్టో వాళ్లందరిని గాఢాగ్రహంతో ప్రశ్నించారు. ఆయన ప్రతినిధి అడిగిన ప్రశ్నకు రెచ్చిపోయి మరొక విలేకరితో కి తలదూర్చనని బిగ్గరగా జవాబు చెప్పారు.

ఆయన ఉద్రేకంతో రెచ్చిపోయి తనను సరిక్రాయాలపై భారతదేశం కొని రాకీయదారు... అన్నారు. దూషణలు కొనసాగుతున్నవని అన్నారు.

ఈ దూషణ కేవలం తనను అవమానపాలు చేయడానికి ఉద్దేశించబడినదనీ, ఇదంతా తనకు వ్యతిరేకంగా కొనసాగుతున్న దుష్ప్రచారమని అన్నారు.

ఈ విధంగా దూషిస్తున్నారు తన తలిదండ్రుల గురించి కూడా ప్రస్తావించి ఉదుగుతున్నదని ఆయన అన్నారు. పత్రికా ప్రతినిధుల సమావేశాన్ని చెడగొట్టాలని కాదు కొడుకోవడంలేదని శ్రీ భుట్టో స్పష్టం చేశారు.

ఇందు ద్వంద్వ ప్రమాణాన్ని పొందలేరని. తమకు దాలాకాలంగా అది అలవాటులో వున్నదని ఆయన చెప్పారు. మీకు ఇష్టమున్నా, లేకపోయినా నామాదిరిగా పుండడానికి ప్రయత్నించమని మిమ్మలను కోరుతున్నానని అన్నారు.

కాశ్మీర్ సమస్య మీ దేశ రాజకీయాలలో ఎప్పుడైనా మార్పులు రావడానికి దారితీస్తుందా? అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు పాక్ అధ్యక్షుడు శ్రీ భుట్టో సహనాన్ని కోల్పోయి ఉద్రేకానికిలోనై ఈ సమాధానం చెప్పారు.

పాకిస్తాన్‌లో ఇప్పుడు ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడిందనీ అక్కడి ప్రజల వాతావరణం చెలరేగుతున్నదని భుట్టో తెలిపారు. ఇంతకు ముందు తన దేశంలో ఇద్దరు సర్వతంత్ర పాలనలో కొనసాగిన ప్రకారోపాలాల గురించి ప్రస్తావించారు.

కనీసం అయిదుసంవత్సరాల వరకైనా తన నాయకత్వాన్ని పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు.

తనను మీరు మెచ్చినా మెచ్చకున్నా తనలాగా మెసలడానికి మీరందరు అలవాటు పడాలనీ, అందుకు తనవద్ద తగు శిక్షణ పొందాలని శ్రీ భుట్టో విలేకరులకు సలహా ఇచ్చారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీపై, అమె కాలాలపట్ల తనకు ఎంతో గొప్ప గౌరవం వున్నదని శ్రీ భుట్టో చెప్పారు.

భారతదేశ ప్రజలు తనను దూషిస్తున్నట్లు భావించడం లేదని ఆయన స్పష్టం చేశారు.

సిమ్లా విశిష్టత

సిమ్లా, జులై 3— శ్రీమతి ఇందిరా గాంధీ భుట్టోల మధ్య కాంతి ఒప్పందం కుదరడంతో ఇరువు దేశాల ప్రజల భవ్యతకు సంబంధించి విప్లవాలు జరుగుతాయని సిమ్లా మరొకసారి విశిష్టత సంతరించింది.

ఇటువంటి చరిత్రాత్మకమైన సమావేశం 1945 జులై ఎనిమిదేన జరిగింది. అప్పుడు లార్డ్ వేవెల్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశం, దేశ విభజన కావాలని జిన్నా పట్టుబట్టడంతో మధ్యలో తరగా భగ్నమయింది.

రెండవసారి ప్రధానమైన సమావేశం. 1946లో క్యాబినెట్ ఇండియా డెలిగేషను ప్రతిపత్తి గురించి వివిధ నాయకులతో తర్కాలు జరిపినపుడు జరిగింది.

స్వాతంత్ర్యం, దేశవిభజనకు ముందు సిమ్లా జరిగిన రెండు సమావేశాలు దేశ విభజనకు నాంది పలికాయి.

కాశ్మీర్ కాంతి కొరకు తమకు దేశాలను కలుపుకొని వేటి ఒప్పందం ఉపయోగంలో భవిష్యత్తుకు సంబంధించి ప్రధానమైన మలుపుగా భావించ బడుతున్నది.

బొప్పట్లలో కొత్త హెడ్ పోస్టాఫీసు ప్రారంభం

బాపట్ల, జులై 3 — బాపట్లలో కొత్త ప్రధాన తపాలా కార్యాలయానికి గుంటూరు పోస్టల్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంటు శ్రీ టి. ముత్యాలరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. గుంటూరు డివిజన్‌లో బాపట్ల మూడవ ప్రధాన కార్యాలయం అని ఆయన అన్నారు. బాపట్ల, రేపల్లె తాలూకాలలోగల 25 పోస్టాఫీసులు ఈ ప్రధాన కార్యాలయం కింద పనిచేస్తాయి.

సొంత రిక్షాలుగల డ్రైవర్లకు లైసెన్సింగ్

రద్దుచేసే ప్రతిపాదన పరిశీలనలో కలదని శాసనసభలో హోంమంత్రి ప్రకటన

"ఆంధ్రజ్యోతి" (ప్రతినిధి) హైదరాబాద్, జులై 3—

సొంత రిక్షాలు గల డ్రైవర్లకు లైసెన్సు పుండాలన్న విధానాన్ని రద్దు చేయవలెనని శాసనసభలో నేడు అన్ని వర్గాల సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. లైసెన్సులులేని రిక్షా డ్రైవర్లను పోలీసులు బెదిరిస్తున్నారని, అలా చేయకూడదని అధికార్లను ఆదేశించవలసిందిగా మంత్రికి విజ్ఞప్తిచేశారు.

శ్రీ పి. వి. రమణ ప్రభృతులు అడిగిన ఒక ప్రశ్నకు హోం మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు సమాధానమిస్తూ సొంత రిక్షాలుగల డ్రైవర్లకు లైసెన్సులు పుండాలన్న విధానాన్ని రద్దు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ప్రకటించారు.

రిక్షాను అద్దెకు తీసుకొనే డ్రైవర్లకంటె స్వంత రిక్షాలుగల డ్రైవర్లకే లైసెన్సుల విషయంలో ప్రాధాన్యత నివ్వాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలియజేశారు.

రిక్షా డ్రైవర్ల సహకార సంఘాలకు లైసెన్సులు ఇచ్చే సమస్యపైన కూడా ప్రభుత్వం త్వరలో నిర్ణయం గైకొనగలదని హోం మంత్రి పేర్కొన్నారు.

మార్చి ఆఖరువరకు రాష్ట్రం మొత్తం మీద లైసెన్సులుగల రిక్షాలు 32 వేల 580 వున్నాయని, తొమ్మిది వేల 931 రిక్షాలకు లైసెన్సులులేవని వెల్లడించారు.

నిజాం భవనాల స్వాధీనం

శ్రీ ఎం. శ్రీనివాసులురెడ్డి వ్యవస్థాపక ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు సమాధానమిస్తూ, వగరం మధ్యలో 17 ఎకరాల మేరకు విస్తరించుకొనివున్న నిజాం సవాలు కోశిలిని భవనాలను స్వాధీనంచేసుకొనడానికి రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ నిశ్చయించిందని అన్నారు.

గృహనిర్మాణాలకు అర్హత సహకారం చేయగలమని పట్టణాభివృద్ధి సంస్థ బాధ్యతం దేవేసట్లుకూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

వస్తున్నట్లైతే నిజాం సవాలు తన మొత్తం ఆస్తిలోనుండి తన పై ఆధారపడిన వారందరికి సహాయకరిగా ఇచ్చివేశాడని, ప్రస్తుత నిజాం అతనవాలు, భూమిని అమ్మివేయడానికి ప్రయత్నిస్తున్నాడన్న సంగతి నిజమేనా అని ఒక సభ్యుడు అడిగారు.

తనకు ఆ సంగతి తెలియదని, అయితే ఆ తరహాలు స్థలాలపై హక్కుదారులు ఎవరూ లేరన్న సమాధానం మాత్రం తనకు తెలిసి అన్నారు.

అనంతర ప్రశ్నకు సమాధానమిస్తూ పట్టణ ప్రాంతాలలోని ఖాళీస్థలాల నిర్మాణాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్సు జారీచేసిన తరువాతి, భూములు స్వాధీనం అనేయడంవలనిదిగా పురాతన సంఘటనా భూముల స్వాధీనానికి సంబంధించిన అపీళ్లకు అత్యవసరాలు పంపించినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

కింగ్‌కోఠి భవనాలను స్వాధీనం చేసుకొనడమంటే ప్రతిష్ఠగానో, పరోక్షంగానో నిజాం సవాలు సహకారం చేయడమేనని ప్రజలు అనుకొంటున్నారని, అందువల్ల ఆ ప్రతిపాదనను విరమించవలసిందని శ్రీ ఎం. శ్రీనివాసులురెడ్డి సూచించగా ముఖ్యమంత్రి తిరస్కరించారు.

నిజాం సవాలు భవనాలను ప్రభుత్వానికి ఉచితంగా ఇచ్చివేశారా అని పర్యుదిశాలు అనుగా లేదని ముఖ్యమంత్రి ప్రత్యుత్తరమిచ్చారు.

అలా ఉచితంగా ఇస్తానని నిజాం సవాలు అంటే ప్రభుత్వం సంతోషంతో స్వీకరిస్తుందని అన్నారు.

అభివర్ధిని స్వాధీనంచేసుకొని అందులో ఆసుపత్రి నెలకొల్పవలసినదని అయితు సంవత్సరాల క్రితం ప్రభుత్వం అడుగుతున్నదనీ, అయితే విధుల లేనందువల్ల ఆలోచనను విరమించుకొనట్లు శ్రీ సి. వి. ప్రకటించారు.

పల్నాడు కాలువా కారెంపూడి పనులకు నిధి గొనడానికి నడిపడానికిగాను ఆ సంస్థకు చెందిన అనేక భూములను ప్రయివేటుసంస్థకు అప్పగించే హక్కును శ్రీ ఎం. శ్రీనివాసులురెడ్డి ప్రభృతులు ప్రశ్నించారు.

ప్రశ్నకు వ్యవసాయ కార్మిక మంత్రి శ్రీ కాకాని సమాధానమిస్తూ 30 వేల 273 రూపాయల వ్యయంతో కారెంపూడిలో ప్రభుత్వం గొనడంపని నెలకొల్పబడిన అక్కడి మొదట 800 పశువులకు నామకరణం కల్పించడం జరిగిందనీ, అయితే ఇప్పుడు 40 మాత్రమే కలవని అన్నారు.

గోవులను నడిపడానికిగాను దానికి సంబంధించిన భూములను ఒక ప్రయివేటు సంస్థకు కౌలుకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ సంస్థ నిర్వహణలో విఫలమైతే తిరిగి అటవీ శాఖకు అప్పగించడం జరుగుతుందని శ్రీ కాకాని ప్రకటించారు.

ఆ భూమిని భూములు లేని పేదవేదలకు ఇవ్వవచ్చునని శ్రీ వగిరెడ్డి సూచించగా మంత్రి అందుకు విరాకరించారు.

రాష్ట్రంలో 5 లక్షల అంధులు

శ్రీ డి. వెంకటేశం అడిగిన ప్రశ్నకు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ అన్సారీ సమాధానమిస్తూ రాష్ట్రంలో సుమారు అయిదు లక్షల మంది అంధులు కలరని, వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయగలదని అన్నారు.

అంధులకు శరణాలయం నెలకొల్పాలని, వారికి హస్తకళలలో శిక్షణ గరిపవలసిన అవసరం ఉందని సూచించగా ప్రతిపాదనను పరిశీలించగలమని మంత్రి హామీ ఇచ్చారు.

శ్రీ వెంకటేశం అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఫ్యాక్టరీ కార్మికుల గ్రాచ్యుటీ అవసరాలను అన్నిని ప్రభుత్వంలో ఎక్కడ ఉపయోగపడేటట్లు దాఖలా లేనందువల్ల అందిత్వం పొగొట్టడానికి రాష్ట్రంలో అటువంటి అవసరాలను జరిపే ప్రతిపాదన లేదని మంత్రి ప్రశ్నించారు.

విద్యుత్ శాఖ మంత్రి తరపున హోం మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు సమాధానమిస్తూ రాష్ట్రంలో విద్యుదుత్పాదన పెంచడానికి కొత్తగా తొమ్మిది జల విద్యుత్ పథకాలను చేపట్టాలని ఆలోచిస్తున్నట్లు తెలియచేశారు.

విశాఖపట్టణంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్

అక్టోబరునుంచి ప్రారంభం కాగలదని సి.ఎస్. శాస్త్రి వెల్లడి

"ఆంధ్రజ్యోతి" (ప్రతినిధి)

విశాఖపట్టణం, జులై 3— విశాఖపట్టణం టెక్నోక్రాట్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు పని అక్టోబరునుంచి ప్రారంభమవుతుందని 1973 ఆగస్టువరకు 50 శాతం నిర్మాణం పూర్తికాగలదని రాష్ట్ర లఘు పరిశ్రమలాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి మొన్న పాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

టెక్నోక్రాట్స్, బ్యాంకుల ప్రతినిధులు, భారీ పారిశ్రామికవేత్తల సమక్షంలో ప్రసంగిస్తూ, ముడిసరుకులను కొన్నట్లయితే వస్తువులు తయారు చేస్తుందని, షెడ్స్ నిర్మించి అద్దెకు ఇస్తుందని అన్నారు.

ఒక్కొక్క టెక్నోక్రాట్‌కు తమ సంస్థ పథకాన్ని పరిశీలించి బ్యాంకులకు సంవత్సరాలదని, పథకం ఆర్థికంగా సాధ్యమయితుంగాగలదని తృప్తిచెందిన అనంతరం బ్యాంకులు పూర్తి వెల్లడి పెడతాయని. యంత్రాలు కొనుగోలుకు బ్యాంకులు అప్పు ఇస్తాయని శ్రీ శాస్త్రి ప్రకటించారు.

బ్యాంకులు అప్పు ఇవ్వడానికి సిద్ధం కాకపోతే రాష్ట్ర లఘు పరిశ్రమలాభివృద్ధి సంస్థ స్వయంగా అప్పులు ఇస్తుందని మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడించారు.

వ్యాపారం విస్తరణ, సాంకేతిక వ్యవహారాలలో తమ సంస్థ శిక్షణ గరపగలదని అయన పేర్కొన్నారు.

సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఆనంద అధ్యక్షత వహించగా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి అధికారుల రికార్డు దాఖలాలను బట్టి 300 మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు, 1400 మంది డిప్లమో హోల్డర్లు నిరుద్యోగులుగా వున్నట్లు వెల్లడించారు.

సైన్స్ ప్రాక్టికల్ పరీక్షల రద్దు

ఆంధ్ర యూనివర్శిటీ సంకల్పిస్తున్నదట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, జులై 3— సైన్సు కోర్సుల పరీక్షలలో ప్రాక్టికల్సు రద్దు చేయవలెనని ఆంధ్ర యూనివర్శిటీ ఆలోచిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ శ్రీ బుల్లయ్య మొన్న పాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

ఆంధ్ర యూనివర్శిటీ కెమిస్ట్రీ శాఖ భవనంలో ఆరు దాఖలాలపాటు జరిగిన రసాయన శాస్త్రాధ్యాపకుల వేసవి శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా ప్రసంగిస్తూ ఈ విషయంలో అధ్యయన శాస్త్రాల మండలితో యూనివర్శిటీ సంప్రతిస్తున్నట్లు తెలియజేశారు.

విపణివీథి

విజయవాడ

బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 3—

వెండి 1 కి. గ్రా	10.00
వెండి 10 గ్రా.	6.15

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	360.00
పాలకొల్లులో	320.00
అమలాపురంలో	300.00

మద్రాసు మార్కెట్టు

(ఓపెనింగ్)

మద్రాసు, జులై 3—

పేడుకనగసిప్పు	152.00
పేడుకనగనూనె	390.00
పేడుకనగపిండి	42.75
ఆముదం నూనె	315.00

ఆహ్వానము

ఒంగోలు సహకార భూమి తనఖా బ్యాంకు, ఒంగోలు.

పై బ్యాంకుయొక్క "నూతన భవన ప్రవేశ మహోత్సవము" తేదీ 7-7-72 శుక్రవారం సాయంత్రము 6 గంటలకు ఒంగోలు ట్రంక్ రోడ్డులోని నూతన భవనమందు జరుగును.

ఆంధ్ర రాష్ట్ర కేంద్ర భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ G. V. చంద్రశేఖరరెడ్డి, B.A. B.L. గారు భవన ప్రవేశోత్సవము జరిపెదరు.

శ్రీ రొండా నారపరెడ్డిగారు అధ్యక్షత వహించెదరు.

ఒంగోలు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ D. V. రమణారెడ్డిగారు సహకార శెంబా ప్రతిష్ఠ జరిపెదరు.

ఒంగోలు భూమి తనఖా బ్యాంకు సహకార సభ్యులెల్లరు తమ ప్రతినిధులే వ్యక్తిగతమైన ఆహ్వానముగా భావించి తప్పక విచ్చేసి ఉత్సవములో పాల్గొని జయప్రదము గావించ ప్రార్థన.

ఇట్లు,
దేవరపల్లి పోలిరెడ్డి,
అధ్యక్షుడు.

ఒంగోలు,
1-7-72.

దక్షిణ మధ్య రైల్వే టెండరు నోటీసు

1-8-1972 తేదీ నుండి ప్రారంభమై ఒక సంవత్సర కాలమునకు ఎస్. ఓ. ఆర్. సికింద్రాబాద్, విజయవాడ మరియు హుబ్లీ రైల్వే డివిజనులలో పిడిపాలిమెంటుచే నడువబడు కాంటీనుగా యూనిట్లకు అప్పలదులు సప్లయిచేయు టకుగాను పీలవేసిన టెండర్లు, దక్షిణ మధ్య రైల్వే స్వంతదారు అయిన లాభదాయక అధ్యక్షుని తరపున చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, సికింద్రాబాద్ వారిచే కోరబడుచున్నవి.

2. కంట్రాక్టుయొక్క సుమారు విలువ రు. 26,000/-.

3. టెండరులు మరియు షరతులతో సహా టెండరు భాగములు షెడ్ ఒకటికి రు. 5/-లు చెల్లించి చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ కార్యాలయపు కాంటింగ్ సెక్షన్, రైలువిలయం పరోక్షనిదివిరోడు, సికింద్రాబాద్-30 నుండి 7-7-1972వ తేదీ గం. 15-00 ల వరకు పొందవచ్చును. దీనికి చెల్లించి పొమ్ము పట్టి పరిస్థితుల ను వారము చేయబడును.

4. ఎర్నెస్టుమనీగా రు 650/-లు నగదుగా చీఫ్ కాషియర్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారికి 14-7-1972 తేదీ గా గం. 12.00 ల గా చెల్లించాలి అందుకుగాను పొందిన నగదు రసీదు టెండరుతో పాటు దాఖలుచేయవలయును.

5. టెండర్లు 14-7-1972 తేదీ గం. 12.00 ల వరకు తీసుకొనబడి, తిరిగి 14-7-72 తేదీ గం. 15.00 లకు అప్పటికి హాజరుకాబడిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.

Pub 144/72-73.

ఆంధ్రజ్యోతి వచిత్ర వారపత్రిక చదవండి.

నిరాలా

ఆదాయకరమైనది

రోజంతా బట్టలను ఉతకడానికి నిరాలా సబ్బులో ఒకే ఒక చిన్న ముక్క చాలు. బట్టలను పరిశుభ్రంచేసే శక్తిని అత్యధికంగా అది కలిగివుండడమే దీనికి కారణం. తెల్లబట్టలను దగదగ మెరిసేటట్టు, రంగుబట్టలను ప్రకాశవంతంగాను చేయగలదు. అతి నున్నితమైన సిల్కు, సింథెటిక్ వస్త్రాలతో సహా అన్ని రకాల బట్టలను దీనితో ఉతుక్కోండి.

తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు

ASP-TIL-35-TEL

Printed and Publishedby K. L. N Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor : Narla Venkateswara Rao.